

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 22 జూన్ 2025




## దైనందిన జీవితంలో
# యోగా సాధన నిరంతర ప్రక్రియగా ఉండాలి

**జిల్లాలో మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి దైనందన జీవితంలో యోగా సాధన నిరంతర ప్రక్రియగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిఎస్ఏ క్రీడా మైదానంలో యోగాంధ్ర ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి మణికంఠ చందోలు, జేసి జి.విద్యాధరి, డిఎఫ్ఓ భరణి, నగరపాలక మేయర్ అముద, చుడా ఛైర్మన్ కఠారి హేమలత పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజులు యోగాంధ్ర కార్యక్రమాలు రెవెన్యూ, టూరిజం, తదితర శాఖల సమన్వయంతో నిర్వహించడం జరిగిందన్నారు. యోగాంధ్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో యోగా సాధన కార్యక్రమంలో పాల్గొని యోగా వలన కలిగే లాభాలను ప్రజలకు సందేశం రూపంలో పంపారన్నారు.



జిల్లాలో యోగాంధ్రలో భాగంగా 7 ప్రదేశాలలో భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించగా అందులో పులిగుండు, బోయకొండ, కాణిపాకం, కంగుంది వంటి నాలుగు పర్యాటక స్థలాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 20వేల మంది పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు 5 వేల మంది ట్రైనర్లను కేటాయించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 5 లక్షల పైబడి ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న వారికి సర్టిఫికేట్‌లు అందించారు. యోగాను నెల రోజుల మిగతా 2లో

## అందరి జీవనవిధానంలో
# యోగా ఒక భాగం కావాలి

**అన్ని విద్యాలయాల కరికులంలో యోగా తప్పనిసరి చేయాలి**

**జిల్లా వ్యాప్తంగా 6200 ప్రాంతాల్లో 11వ ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్**

**యోగా ద్వారా సమాజంలో సానుకూల, ఆరోగ్యకర దృక్పథం అలవడాలి**

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి బ్యూరో/ ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అందరి జీవన విధానంలో యోగా ఒకభాగం కావాలని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ తారకరామ స్టేడియంలో ఏర్పాట్లు చేసిన 11వ ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి ఎస్వీ, వేదిక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు ఆచార్య అప్పారావు, మిగతా 8లో




## 26 నుండి జూలై 5వ తేదీ వరకు పెరియాళ్వార్ ఉత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని గోవిందరాజస్వామివారి ఆలయానికి అనుబంధంగా వున్న శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో జూన్ 26 నుండి జూలై 5వ తేదీ వరకు పెరియాళ్వార్ ఉత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పెద్దజీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి తమ శిష్యబృందంతో కలిసి శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలోని పెరియాళ్వార్‌వారి సన్నిధిలో ప్రబంధ పాశరాలను నివేదిస్తారు. చివరి రోజైన జూలై 5వ తేదీ ఉదయం పెరియాళ్వార్‌కు తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం గోవిందరాజస్వామి గరుడవాహనంపై, పెరియాళ్వార్ గజవాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. మహావిష్ణువుకు పెరియాళ్వార్ పరమభక్తుడు. ఆండాళ్ అమ్మవారికి ఈయన తండ్రి పెరియాళ్వార్ తులసి మాలలు కట్టి ప్రతిరోజు సమర్పించేవారు. తండ్రితో పాటు ఆరాధించిన ఆండాళ్ అమ్మవారు చివరకు స్వామివారినే భర్తగా భావించారు. పెరియాళ్వార్ ఎన్నో పాశురాలను రచించి స్వామి వారికి అర్పించారు. ఈయనకు శ్రీమహావిష్ణువు సాక్షాత్కారం జరిగినట్టు అర్చకులు తెలిపారు.

# బడితో బడా వ్యాపారం




**ప్రైవేట్.. కార్పొరేట్ పాఠశాలల యదేచ్ఛ దోపిడీ**

**కుప్పం పట్టణంలో బరితెగిస్తున్న విద్యాసంస్థలు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలోనే అమలు కాని విద్యా హక్కు చట్టం**

**అధిక ఫీజులు చెల్లించలేక అప్పులపాలవుతూ నరకయాతన అనుభవిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

**బడితో బడా వ్యాపారంలో మరో కోణమే రెసిడెన్సీ**

విద్య పేరిట లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దందాలో మరోకోణమే రెసిడెన్సి. కాట్ బుకింగ్ పేరిట ఏ విధంగా విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారో ఆయా విద్యా సంస్థల బండారాన్ని.. అక్కడ కల్పిస్తున్న వసతుల లేమిని ఆధారాలతో సహా నేటి దినపత్రిక మేజర్‌న్యూస్ పాఠకుల ముందుకు తీసుకురాబోతోంది.

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం కేంద్రంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాపారం జడలు విప్పుతోంది. బడితో వ్యాపారంగా కుప్పం పట్టణంలో ప్రజ్ఞ ఇన్నోవేటివ్ స్కూల్,ఏవిఆర్ స్కూల్, విజయవాణిస్కూల్, ప్రగతి, శ్రీవిద్యా నికేతన్, మిగతా 8లో




## విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా వేదిస్తున్నారు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొత్తఇండ్ల మున్సిపల్ హైస్కూల్‌లో 10వ తరగతి పాసైన విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండ వేధిస్తున్నారని శనివారం తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కళాశాలలు తెరిచి వారం రోజులు కావస్తున్న టీసీలు ఇవ్వకుండ హెచ్‌ఎం కాలయాపన చేస్తున్నారని అడిగితే 100 మంది విద్యార్థులకు టీసీలు రాయాలి కదా అని దురుసుగా సమాధానం ఇస్తున్నారన్నారు.



## బదిలీల ప్రక్రియలో ఎవ్వరి మాటలు నమ్మి మోసపోవద్దండి
### రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియకు సంబంధించి ముఖ్యసూచనలను జారీ చేశారు గ్రామ / వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొత్తం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లోని నిబంధ నలకు లోబడి పారదర్శకంగా చేపట్టడం జరుగుతుంది. బదిలీల్లో సచివాలయ కార్యదర్శుల అర్హతలను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుంది. బదిలీలను మీకు అనుకూలంగా/ మీరు కోరిన చోట చేయిస్తామని చెప్పే మాటలను, వదంతులను, ఇతరత్రా మాటలను నమ్మ వద్దు. కేవలం సచివాలయ కార్యదర్శుల అర్హతలు అనుసరించి నిబంధనల మేరకే బదిలీలు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాం. అపోహలను నమ్మి మోసపోవద్దని రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అనంతపురం వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## యోగ చేయండి ఆరోగ్యంగా ఉండండి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవన శైలిలో ప్రతి ఒక్కరు తప్పకుండా యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కృష్ణవేని సావిత్రి అన్నారు. పాకాల మండలం కాపలి వారిపల్లి పంచాయతీలో శనివారం పద కొండవ అంతర్జాతీయ యోగా దిన పురస్క రించుకొని యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెంగల్ రాయలు. పంచాయతీ సెక్రటరీ బషీరా. వార్డ్ మెంబర్స్ వేణు. లక్ష్మీదేవి ,ప్రభావతి ,శోభ , ఉమా, లక్ష్మి, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాలికల హాస్టల్‌ను పరిశీలించిన తహసీల్దార్

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఏకొల్లు ఎస్సీ బాలికల హాస్టల్‌ను శనివారం స్థానిక తహసీల్దార్ శైలకుమారి పరిశీలించారు. ఆమె ఇటీవల ప్రభుత్వం పరంగా మంజూరైన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు విద్యార్థినిలకు మౌలిక వసతులు మరుగుదొడ్లు విద్యార్థిని యొక్క హాస్టల్ రూమ్‌లు మొదలగునవి పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలని తెలిపారు, వారికి భోజన సౌకర్యాలు, ప్రభుత్వం అమలు చేసిన మెను పకారం అందించాలని తెలిపారు, విద్యార్థినులకు బుక్స్ యూనిఫామ్ అన్ని వచ్చేసాయా అని హాస్టల్ వార్డుని అడిగి తెలుసుకున్నారు, తాసిల్దార్‌తో పాటు హాస్టల్ వార్డునమ్మ శేషమ్మ తదితరులు ఉన్నారు.

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శిల్పారామం వాకర్స్ అసోసియేషన్ మరియు కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్, అధ్యకుడు డా. పి.సి. రాయులు ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శిల్పారామం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. యోగాను భారతదేశం ప్రపంచానికి అందించిన శాశ్వత బహుమతిగా పేర్కొంటూ, ఆరోగ్యం, మానసిక శాంతికి మార్గ దర్శకంగా ఈ యోగ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా అభిమానులు, నడకదారులు, స్థానిక సమాజ సభ్యులు పాల్గొ న్నారు. శారీరక, మానసిక ఐక్యతకు ప్రతీకగా ఈ ఉత్సవం నిలిచిందని తెలియజేశారు.



## కుప్పం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ బాధిత రైతులు ఆవేదన

**శాంతిపురం మేజర్‌న్యూస్:** శనివారం ఎయిర్పోర్ట్ బాధిత రైతులు మండల కేంద్రంలోని బడుగుమాకులపల్లి వద్ద విలేక రులతో సమావేశం అయ్యారు. వారు మాట్లాడుతూ శాంతి పురం మండలం అమ్మవారి పేట, సొన్నేగానిపల్లి, కొల మడుగు, దండికుప్పం రెవెన్యూ గ్రామాలకు చెందిన రైతులం దరూ చిన్న సన్నకారుల రైతులే న్నారు. మా ప్రాంతంలో ఎయిర్పోర్ట్ వద్దు మాభూములు మాకు ముద్దు అని కుప్పం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ బాధిత రైతులు పేర్కొన్నారు. ఇక్కడ అందరికీ ఒక ఎకరా రెండు ఎకరాలు లేదా ఐదు ఎకరాలు భూములు మాత్రమే ఉన్నాయి. ఈ భూములను తరతరాలుగా వారసత్వంగా పొంది ఎంతో కష్టపడి అప్పులు చేసి భూముల ను వ్యవసాయానికి అనుగుణంగా మార్చుకున్నామన్నారు. ఈ ప్రాంతం మెట్ట భూమి కావడం తో అత్యధికంగా బోర్లు వేసి ఒకటో రెండో బోర్లలో వచ్చే నీటితో బంగారం లాంటి పంటలను పండిస్తున్నామన్నారు. సంవత్సరానికి మూడు పంటలు పండించే సారవంతమైన భూములను ప్రభుత్వం ఏర్పాటు పేరుతో బలవంతపు భూసేకరణ చేయడం చాలా దారుణం అన్నారు. 2013 భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా భూములను లాక్కొని రైతుల నోట్లో మట్టి కొడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 2014లో 450 ఎకరాలను ఎయిర్ పోర్టు కొరకు భూసేకరణ చేసి ఇప్పటివరకు పునాది రాళ్లు కూడా వేయలేదన్నారు. ఇక్కడ ఎయిర్పోర్ట్ వస్తే స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఎలాంటి ఉపయోగముండదన్నారు. ప్రభుత్వం చెప్పే విధంగా వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి గాని ఇంకో రకంగా ఏమైనా ఎగుమతులు చేయడానికి ఈ ప్రాంతంలో అలాంటి పారిశ్రామికవేత్తలు ఎవరూ లేరన్నారు. అదే ఎయిర్పోర్టుకు బదులు పరిశ్రమలు తీసుకొని వస్తే నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించిన వారవుతారన్నారు. తాము అభివృద్ధికి ఎన్నడూ అడ్డు కాదని మా యొక్క రైతుల పరిస్థితిని కూడా చూడాలని మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.



## యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)
కార్యక్రమంగా కాకుండా నిరంతర జీవన విధానంగా భావించి సాధన చేయాలని, యోగా ద్వారా ప్రజల మానసిక, శారీరక ధృడత్వం మెరుగుపడుతుందన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శ్వాస మీద ధ్యాస నిలిపి ప్రతి రోజు యోగా చేయండి.. సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రముఖుల చేతుల మీదుగా మెగా ట్రైనర్స్‌కి ఎం.విశాల్, రెడ్డి మస్తాన్, రాధిక, సునీత ప్రేమ్ రాయి ప్రశంస పత్రాలు, మెమెంటోలు అందజేశారు యోగ గురువులైన శ్రీనివాస్ నాయుడు, బాబు నాయుడు లకు ప్రశంసా పత్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, టూరిజం అధికారి గౌరీ, బిజెపి పార్టీ ప్రతినిధి జగదీష్, ఆర్డీవో శ్రీనివాసులు, అర్బన్ ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలోలి శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక త్యాగరాజు మండపంలో యోగ నిర్వహించారు. సుబ్బరామయ్య మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో యోగ ముఖ్యమైనదని ప్రాచీన కాలం నుంచి ఋషులు దేవతలు కూడా యోగా చేసేవారని గుర్తు చేశారు. లినరేంద్ర మోడీ ప్రధానమంత్రిలి అయ్యాక యోగాకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి యోగాకు అంతర్జాతీయంగా గుర్తింపు తీసుకువచ్చారని తెలియచేశారు. లిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలందరూ ప్రతిరోజు యోగా చేయడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు అలాగే రోగాలను నియంత్రించు కోవచ్చునని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బాబు పాఠశాలలో వారానికి ఒక రోజు యోగా క్లాసులు నిర్వహించేలా చూస్తాము అని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గుండాల గోపీనాథ్, తెలుగుదేశం జనసేన నాయకులు పోకల జనార్ధన్ జంగం శెట్టి సుబ్రహ్మణ్యం, తిరుత్తని వేణుగోపాల్, పిరమిడ్స్ స్పిరిచువల్ సొసైటి ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఏర్పేడులో యోగాంధ్రా దినోత్సవం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాపానాయుడు పేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. మొక్కలు నాటి, యోగాంధ్రా కార్యక్రమంను తెలుగుదేశం పార్టీ ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం. నాగరాజు నాయుడు, యోగ గురువు మోహన కృష్ణ, జడ్పీ హై స్కూల్, జూనియర్ కాలేజీ, ఎంపీపీ స్కూల్, పీహెచ్ సెంటర్, ఎంపీపీ స్కూల్, ధర్మరాజు స్వామి దేవాలయంలో స్థానిక



నేతలు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ధ్యానం, యోగాసనాలు, ప్రాణమయం చేయించి, యోగ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.లావణ్య,ఉష,కృష్ణప్ప మొదలి, సీతాపతి, వరదయ్య మురుగన్, అర్జున్ బాబు,రవి కుమార్, జాఫర్, తంభ మూరుగప్ప, మనోహర్ నాయుడు విజయ్, లోకా పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఏర్పేడు మండలం మడిబాక గ్రామ పంచాయతీ రాజుల కండ్రిగ ప్రాథమిక పాఠశాలలో గ్రామ ప్రజలు, యువత, పాఠశాల విద్యార్థులు యోగాంధ్ర కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడం జరిగింది. టీచర్ రత్న కుమార్ మాట్లాడుతూ యోగా మన సంస్కృతి, మన సంపద, శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మడిబాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కడివెళ్ళ చెంగల్ రాజు,ఎండి పుత్తూరు సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట తపస్య పాఠశాల లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ఈ యోగ కార్యక్రమంలో 500 మందికి పైగా విద్యార్థులు, 60 మంది ఉపాధ్యాయుల, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేసారు. పాఠశాల తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలీ మాట్లా డుతూ విద్యార్థులూ, ప్రతి ఒక్కరూ యోగా పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాల్సిన అవశ్యకత ఉందని తెలిపారు. అనంతరం పాఠశాల డైరక్టర్ కె. అనూష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆసనాలు, శ్వాస వ్యాయామాలు, ధ్యానం అలవర్చుకోవాలి. అవి శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందడానికి ఎంతగానో దోహదం చేస్తాయని వివరించారు.



## విద్యార్థినికి జాతీయస్థాయి ఎక్సలెన్స్ అవార్డు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక యశోద నగర్‌లోని లిటిల్ ఏంజెల్స్ విద్యార్థిని ఆర్.రెడ్డి గీతిక జాతీయ స్థాయిలో ఎక్స లెన్స్ అవార్డు పొందడం జరిగింది.టిసిఎస్ భాగస్వామ్యంతో "వ్యర్థాలను ఉపయోగించి కొత్త ఉత్పత్తులను తయారు చేయడానికి అవలంబించే ఐదు పద్ధతులు" అనే అంశంపై ఆగస్టు 2023న నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రెడ్డి గీతిక జిల్లా స్థాయిలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. అనంతరం నిర్వహించిన రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ప్రథమ స్థానంలో విజేతగా నిలిచింది. ఈ మేరకు ఢిల్లీలో రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులమీదుగా "లిటిల్ చాంప్ ఎక్సలెన్స్" అవార్డును పొంద



దం తిరుపతికే కాకుండా రాష్ట్రానికే గర్వకార ణమని పాఠశాల డైరక్టర్ డాక్టర్ శ్వేతారెడ్డి ప్రశంసించారు.లిటిల్ ఏంజెల్స్ పేరు ప్రఖ్యాతలను జాతీయస్థాయిలో శిఖరాగ్రాన నిలిపిన రెడ్డి గీతిక.. భవిష్యత్తులో అంచలంచలుగా ఎదిగి ఎన్నో అవార్డులను సాధించాలని పాఠశాల అధినేత కే.రాజ గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. నర్సరీ నుంచి లిటిల్ ఏంజెల్స్ లో చదువుతున్న రెడ్డిగీతిక తల్లిదండ్రులైన ఎస్.హరిత,రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులలోని నైపుణ్యాలను వెలికి తీయడం లో లిటిల్ ఏంజెల్స్ ఉపాధ్యాయుల కృషి అభినంద నీయమని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శర్వాణి, అలాగే ఉపాధ్యాయ బృందం రెడ్డి గీతికను పుష్పగుచ్చంతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేని కలసి కృతజ్ఞతలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులుగా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌ని కలసి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఉదయం ఎంఎల్‌ఏ నివాసంలో కలసిన దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి మండల అధ్యక్షులుగా పార్టీ ఉన్నతికి అన్ని విధాల కృషి చేస్తానని పేర్కొన్నారు. అదే విదంగా తెలుగుదేవం పార్టీ నాయకులు మాజి పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మెన్ తానంకి నానాజిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట తిక్కవరం సర్పంచ్ సతీష్‌రెడ్డి, కడివేడు తెలుగుదేశం నాయకులు జానకిరామిరెడ్డి ఉన్నారు.

## ఎన్.బి.కె.ఆర్ కళాశాలలో యోగా దినోత్సవం

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యానగర్‌లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్



కళాశాలలో ఎంతో ఉత్సాహంగా చురుకైన భాగస్వామ్యంతో యోగా దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్ రెడ్డి హాజరయ్యారు. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొడంగవే మార్గదర్శకత్వంలో 10(ఏ) నావల్ యూనిట్ సహకారంతో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో యోగా నిపుణులు నయాగో స్కూల్ ఆఫ్ యోగా వ్యవస్థాపకుడు టి.యజ్ఞేష్ సింగ్, యోగా బోధకురాలు సునోలా, ఎ.రామభాగ్య. సిబ్బంది, 600మందికి పైగా విద్యార్థులు,అధ్యాపక సభ్యులు యోగా సెషన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రపంచవేడుకలో భాగంగా వివిధ యోగాసనాలను అభ్యసించారు. యోగా బోధకులు పాల్గొనేవారికి ఆసనాల ద్వారా మార్గనిర్దేశం చేస్తూ శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం యోగా యొక్క ప్రాముఖ్యత  ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల డైరెక్టర్ డా.వి.విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగా విద్యార్థులకు శక్తివంతమైన సాధనమని. ఇది వారి విద్యాపనితీరు, శారీరక శ్రేయస్సు భావోద్వేగ ఆరోగ్యాన్ని పెంచుతుందన్నారు. వారు సమతుల్య, దృష్టి కేంద్రీకరించిన, నమ్మకంగా ఉన్న వ్యక్తులుగా ఎదగడానికి సహాయపడుతుందన్నారు. సెషన్ తర్వాత, పాల్గొన్న వారందరికీ రిఫ్రెష్‌మెంట్‌లు అందించబడ్డాయి. ప్రశంసల సూచకంగా, డాక్టర్ విజయ కుమార్ రెడ్డి యోగా బోధకుల విలువైన సహకారం మరియు సమాజానికి చేసిన సేవకు వారిని సత్కరించారు.

## యోగ జీవితంలో ఒక భాగం కావాలి

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పులివెంద్ర గ్రామం సమీపంలో ఉన్న పద్మావతి విశ్వవిద్యాలయం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఎంఈఓ కె.మల్లికార్జునరావు ఆధ్వర్యంలో 200 మందితో పాఠశాల విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు ఈ కార్యక్రమం ఎంఈఓ విద్యార్థులతో ఉత్సాహంగా,ఉల్లాసంగా నిర్వహించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రతిరోజు పాఠశాలలలో గంట పాటు యోగాసాధన చేయించాలని, యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యం,మానసిక ఉల్లాసంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది, మండల ఎంఆర్సి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. యోగా కార్యక్రమం పద్మావతి పాఠశాలలో ఏర్పాటు చేసినందుకు పాఠశాల ప్రిన్సిపాల్‌ని ఎంఈఓ మల్లికార్జున రావు అభినందించారు.



## ప్రతినిత్యం యోగాసనాలు చేయాలి

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** బిసి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి యోగాసనాలు



వేసిన శ్రీనివాసు నాయుడు ఉత్సాహంగా, ఉల్లాసంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణప్రతి రోజు పాఠశాలలలో గంట పాటు యోగా సాధన చేయించాలి. తెదేపా దొరవారిసత్రం మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసు నాయుడు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం యోగాతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ దొరవారిసత్రం మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసునాయుడు పేర్కొ న్నారు. శనివారం స్థానిక మండల కేంద్రములోని బిసి గురుకుల పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వ హించిన యోగాభ్యాస కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. జీవితంలో యోగా బాగం కావాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.అయన అన్నారు,ఇదే క్రమములో మండలంలోని పలు పాఠశాలలో యోగ డే సందర్బంగా విద్యార్థులచే యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శైలకుమారి, ఎంపీడీవో గోవర్ధన్, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లంపర్తి మనోహర్ రెడ్డి, ఉదయ్ కుమార్, గోపాల్ రెడ్డి, ఎలీషా పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో యోగా

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్  ఎస్సీ బాలుర గురుకుల కళాశాల మైదానంలో శనివారం యోగ డే సందర్బంగా యోగ కార్యక్రమం నిర్వహిం చారు.



యోగాలో తహసీల్దార్ రామయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ సందీప్, ఎంఈఓ నసీం అలీ, గురుకుల కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రిన్సిపాల్ కిషోర్ బాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాశింకు చిట్టమూరు మండల యువత అధ్యక్షులు సాయిమౌళి ఘన సన్మానం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌ను చిట్టమూరు మండల యువత అధ్యక్షులుగా ఎన్నికైన దువ్వూరు సాయిమౌళి రెడ్డి ఘనంగా సన్మానించారు. చిట్టమూరు మాజీ జడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శనివారం సాయిమౌళిరెడ్డి గూడూరులో ఎమ్మెల్యేను కలిశారు. తనపై నమ్మకంతో ఎమ్మెల్యే మండల యువత అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పదవి కట్టబెట్టిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన మౌళి రెడ్డి ఎమ్మెల్యే అడుగుజాడల్లో పార్టీ పటిష్టత, ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తానని మేజర్‌న్యూస్‌కు తెలిపారు.



## శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం యోగాతోనే సాధ్యం: గణపర్తి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** శారీరక దారుఢ్యం,మానసిక ఉల్లాసం యోగాతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల



అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు. శనివారం స్థానిక గణపర్తి మార్కండేయ నాయుడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించిన యోగాభ్యాస కార్యక్రమంలో కలిసి విద్యార్థులతో యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు.దైనందిన ఉరుకుల పరుగుల జీవితంలో పని ఒత్తిడి తగ్గించేందుకు యోగాసనాలు ఉపయోగపడతాయన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే  కూటమి ప్రభుత్వ లక్ష్యమన్న కిషోర్ నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు.జీవితంలో యోగా బాగం కావాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## నాగిశెట్టి కుటుంబానికి ఆర్థిక సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన నాగిశెట్టి హరిబాబు అనే కిడ్నీ వ్యాధిగ్రస్తుడి కుటుంబానికి రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం అందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు కిడ్నీ వ్యాధిగ్రస్తుడైన హరిబాబు వైద్యం కోసం సాయం అందించారు. అయితే ఇటీవల హరిబాబు మరణించడంతో అతని కుమార్తె తోషితను చదివించే బాధ్యత ట్రస్ట్ తీసుకుంది. శనివారం ట్రస్ట్ సభ్యులు ప్రజేంద్రారెడ్డి ద్వారా 10వేల రూపాయల నగదును పాప చదువు కోసం తల్లికి అందజేశారు.



ఇలాంటి పేదవారికి ఎందరికో విద్య, వైద్యంలో ఆర్థిక సాయం అందించే రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడుకు నాగిశెట్టి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చేతిపంపులకు మరమ్మతులు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో మరమ్మతులు గురైన పలు చేతిపంపులకు శనివారం ఎంపీడీఓ మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు.మండలంలోని తిమ్మారెడ్డి వాగు కస్తూరయ్య తోపులో మరమత్తులు గురైన చేతిపంపును శనివారం ఎంపీడీవో మనోహర్ గౌడ్ స్వయంగా పరిశీలించి బోర్ మెకానిక్ చెంగయ్యతో దగ్గరుండి మరమతులను చేపట్టారు. నూతన పైపులు, హెడ్‌ను బిగించారు. మరమ్మతులు చేపట్టిన అనంతరం నీరు బాగా వస్తుందడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## గ్రామాల్లో యోగాతో పండుగ వాతావరణం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలో గ్రామా గ్రామాన పండుగ వాతావరణం నెలకొంది. గూడూరు పట్ఠణంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యోగా ప్రాధాన్యతను గుర్తించి చిన్నతనం నుంచే సాధనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే యోగాపై అవగాహన, శిక్షణ ఇచ్చే విధంగా విద్యావిధానంలో మార్పు తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. పట్టణంలోని పలు కూడళ్లు, సంస్థలు, పాఠశాలలు ఎక్కడకక్కడ యోగా కార్యక్రమం నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**చిల్లకూరులో...** ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా చిల్లకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చిల్లకూరు పట్టాభి రామిరెడ్డి, గూడూరు నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి కొండ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

**రేస్ స్కూల్‌లో...** చింతవరంలోని రేస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యోగ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుమ్మడి వెంకటసుబ్బయ్య, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**తమ్మినపట్నంలో...** యోగ దినోత్సవం సందర్భముగా చిల్లకూరు మండలం తమ్మినపట్నం గ్రామంలో నిర్వహించిన యోగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదండ రామస్వామి దేవస్థాన ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోటా సతీష్ యాదవ్  దేవస్థాన కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు,విద్యార్థులు పాల్గొన్నారు.





## శ్రీకాళహస్తి అభివృద్ధిపై కేంద్ర మంత్రులతో ఎమ్మెల్యే బొజ్జలసమావేశం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విశాఖపట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కేంద్ర మంత్రులతో సమావేశమై తన నియోజకవర్గానికి సంబంధించిన కీలక అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంలో ఆయన కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రావు మరియు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ భేటీలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన విభిన్న అంశాలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారు నిర్మాణాత్మక చర్చలు జరిపారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు వృద్ధి, ఆరోగ్య సేవల మెరుగుదల, శ్రీకాళహస్తి దేవస్థానాన్ని ప్రోత్సహించే పర్యాటక అభివృద్ధికి కేంద్ర సహకారం కోసం వివరించారు. కేంద్ర మంత్రులు సానుకూల స్పందనపై సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రహదారి సదుపాయాలు, తాగునీటి సరఫరా మరియు ఆయుష్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద, వెల్‌నెస్ టూరిజం అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను త్వరితగతిన అమలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశాలు రాష్ట్ర–కేంద్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారంతో శ్రీకాళహస్తి అభివృద్ధికి దోహదపడేలా ఎమ్మెల్యే చొరవను ప్రతిబింబిస్తున్నాయి. కేంద్రం నుంచి బలమైన మద్దతుతో శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



## తిరుమలలో సందడి చేసిన బాలీవుడ్ నటి విద్యా బాలన్

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ కథానాయకి విద్యా బాలన్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల విద్యాబాలన్ మీడియాతో మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తిరుమలలో సినిమాల గురించి మాట్లాడనని సున్నితంగా తిరస్కరించారు.



## ఆనందానికి తలుపులు తెరిచే బంగారు తాళం చెవి యోగా

**సత్యవేడు మేజర్ న్యూస్:** ఆనందానికి తలుపులు తెరిచే బంగారు తాళం చెవి యోగా అని ఇన్చార్జ్ ఎంపీడీవో త్రివిక్రమరావు అన్నారు.ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండలంలోని అన్ని సచివాలయ పరిధిలో యోగాసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన యోగాసన కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు,తహసిల్దారు రాజశేఖర్, ఎంఈఓ రవి,ఆర్డబ్ల్యూఎస్ డిఈ శైలజ,విద్యుత్ సబ్ ఇంజనీర్ రవి,మండల పరిషత్ ఏఈ ఇబ్రహీం ఖాన్, దాసు కుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్, స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో ఎంపీడీవో త్రివిక్రమరావు మాట్లాడుతూ ప్రతిరోజు గంటపాటు యోగాసనాలు వేయడం వల్ల శరీరం,మనస్సు,ఆత్మకుశక్తి చేకూరుతుందన్నారు.సమతుల్య ప్రపంచానికి మధ్య వారిదిగా యోగ నిలుస్తుంది అన్నారు.యోగా ద్వారా,మన చుట్టూ ఉన్న ప్రతిదానితో మనకున్న సంబంధం గురించి తెలుసుకునే అవకాశాలు ఉందన్నారు.ఆరోగ్యకరమైన బాహ్యం ఆరోగ్యకరమైన లోపలి నుండి ప్రారంభం అనేది యోగా ద్వారా సాధ్యపడుతుందన్నారు.శరీరాన్ని సాగదీయండి మనస్సును నిశ్చలంగా ఉంచడం అనేది యోగా మార్గం అన్నారు.అందువల్ల ప్రతివారు నిత్య జీవన శైలిలో యోగ ఒక భాగం కావాలన్నారు.యోగ వేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నట్టు ఆయన వివరించారు. తదనంతరం వివిధ భంగిమలలో యోగాసనాలు వేశారు.



## యోగా ప్రపంచానికి భారతదేశం పరిచయం చేసిన ఒక గొప్ప సంస్కృతి

### మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

**పుంగనూరు మేజర్ న్యూస్:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారంఆర్టీసీ బస్టాండ్ రోడ్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షకులచే సూచించిన యోగాసనాలను పట్టణ ప్రజలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రపంచానికి భారతదేశం పరిచయం చేసిన గొప్ప సంస్కృతి పరంపర అని తెలియజేశారు యోగా వల్ల శారీరక ధృడత్వం మానసిక వికాసంపెంపొందుతుందనిప్రజలందరూ యోగాని వారి జీవన విధానంలో ఒక అలవాటుగా మార్చుకుని ప్రతి రోజు యోగా చేయాలని పిలుపునిచ్చారు అదే విధంగా ప్రతి ఉద్యోగి యోగా చేయడం వలన పని ఒత్తిడి తగ్గుతుందని తెలియజేశారు భావి తరాలకు యోగా ఒక ప్రక్రియలాగా కాకుండా మన సంస్కృతి లో



భాగమని తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బరాయుడు పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అన్నదానానికి విరాళాలు

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అన్నదాన కార్యక్రమానికి బెంగళూరు వాస్తవ్యులు బాలసుబ్రమణ్యం దంపతులు దేవస్థానం నిత్యాన్నదాన పథకం నకు లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. సికింద్రాబాద్ వాస్తవ్యులు రంభ రాజేష్ దంపతులు దేవస్థానం నిత్యాన్నదాన పథకంనకు ఏబై వేలు రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఏఈఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో ఎవ్వరి మాటలు నమ్మి మోసపోవద్దండి

**– రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియకు సంబంధించి ముఖ్యసూచనలను జారీ చేశారు గ్రామ / వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొత్తం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లోని నిబంధనలకు లోబడి పారదర్శకంగా చేపట్టడం జరుగుతుంది. బదిలీల్లో సచివాలయ కార్యదర్శుల అర్హతలను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుంది. బదిలీలను మీకు అనుకూలంగా/ మీరు కోరిన చోట చేయిస్తామని చెప్పే మాటలను, వదంతులను, ఇతరత్రా మాటలను నమ్మవద్దు. కేవలం సచివాలయ కార్యదర్శుల అర్హతలు అనుసరించి నిబంధనల మేరకే బదిలీలు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాం. అపోహలను నమ్మి మోసపోవద్దని రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్. అనంతపురం వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి., మిథున్ రెడ్డి, నటి దివి వద్య లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





## స్విమ్స్‌లో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** శ్రీ వేంకట్వేర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటీ సిద్ధ క్లినికల్ రీసెర్చ్ యూనిట్ తిరుపతి వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్లే గ్రౌండ్ నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉ? 6.30 గం..లకు యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ... 2014 సంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రవేశపెట్టారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదిన యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఈ సంవత్సరం థీమ్ యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ అనే నినాదంతో జరుపుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ యోగా సాధన మన దైనందిన జీవితంలో అలవర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక ఒత్తిడిని జయించి దృడంగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. యోగా ఆరోగ్యానికి దివ్యౌషదం అని, అని వర్గాల వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, మానసిక ఒత్తిడిని జయించేందుకు యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడుతాయ న్నారు. దీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్న శారీరక రుగ్మతల నుంచి ఉపశమనం పొందుతారని, అలాగే యోగా చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించడంలో చాలా సహాయపడుతుందని, రోజు యోగా చేయడం వల్ల ఊపిరితిత్తులు మెరుగుపడతాయన్నారు. స్విమ్స్



సంచాలకులు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్, సిద్ద రీసెర్చ్ క్లినిక్ యూనిట్ డా. సామ్రాజ్ తిరుపతి వారు యోగా చేసిన విద్యార్థులకు యోగా మ్యాట్లను అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా, కార్డియాలజీ సీనియర్ ప్రొ. డా. వనజాక్షమ్మ, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా? ముక్తేశ్వరయ్య, ఫిజియోథెరపీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. మాధవి, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సుధారాణి, అలైడ్ హెల్త్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మధుబాబు, యోగా కో–ఆర్డినేటర్ డా శర్వాణి, డా. విశ్వేశ్వర రావు, డా. రవీంద్ర కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎర్రమరెడ్డి, ఎడి (పి.ఆర్) వి. రాజశేఖర్, బాబు సురేష్, నెట్‌వర్క్ ఇంజనీర్ ప్రణయ తేజ, బెనర్జీతో పాటు సిద్ధ క్లినికల్ రీసెర్చ్ ఇన్‌చార్జ్. తిరుపతి యూనిట్ డా. సామ్రాజ్, సిద్ధ క్లినికల్ విభాగాధిపతి డా. తిలగవతి సిబ్బంది, స్విమ్స్ ఫ్యాకల్టీ, ఎం.బి.బిఎస్, శ్రీ పద్మావతి మహిళా వైద్యకళాశాల, ఫిజియోథెరపి, నర్సింగ్, అలైడ్ హెల్త్ సైన్స్ కళాశాల విద్యార్థినీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యం

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాల రూపొందించిందని అందులో భాగంగా రామచంద్రాపురం మండలంలో మహిళలను వ్యాపారవేత్తలుగా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు బ్యాంకులు సహకరించి విరివిరిగా రుణాలు మంజూరు చేయాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభన్ బాబు కోరారు. ఆయన రామచంద్రాపురం మండలంలో పర్యటించారు. ఏపీజీబీ ఆర్ సి పురం, ఏపీజీబీ కుప్పం బాదూరు బ్రాంచ్లకు మేనేజర్లతో చర్చించారు. ముఖ్యంగా మహిళ స్వయం సహాయక సంఘాల కు నిర్దేశించిన టార్గెట్ ప్రకారం బ్యాంకు లింకేజీ, ఉమెన్ ఎంటర్ప్రైజెస్ పీఎంఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ రుణాల మంజూరు విషయంగా,బ్రాంచ్ మేనేజర్లలను కోరారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేసి ప్రభుత్వ లక్ష్యానికి సహకరించాలని బ్యాంక్ మేనేజర్లను ఆయన కోరారు. ప్రభుత్వం వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ పెన్యూర్ కింద మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని ఆయన బ్యాంక్ మేనేజర్లకు తెలియజేశారు. కాబట్టి బ్యాంకర్స్ కూడా ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా మహిళా వ్యాపారవేత్తలకు మండలానికి నిర్దేశించిన టార్గెట్ 230 మందికి గుర్తించిన ఔత్సాహిక వ్యాపారవేత్తలను తయారు చేసే దిశలో బ్యాంకర్స్ ప్రముఖ పాత్ర వహించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏపీజీబీ ఆర్ సి పురం బ్రాంచ్ మేనేజర్ రాధాకృష్ణ , కుప్పం బాదూరు బ్రాంచ్ మేనేజర్ రాము, ఏపిఎం గురుమూర్తి, సీసీ సుధాకర్ పాల్గొన్నారు.



## శారీరక,మానసిక ఆరోగ్యం కోసం యోగా :ఎస్పియం వివి విసి ఉమ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగా ఉపయోగ పడుతుందని, కావున ప్రతి ఒక్కరూ జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ అభిప్రాయ పడ్డారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని వర్సిటీ నందు వెయ్యి మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాచురోపతి, పూర్ణ, ఆయుష్ మంత్రిత్వ శాఖల తరపున వర్సిటీ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమంలో వైస్ ఛాన్సర్ ఉమ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని, ఈ జి ఎస్ గోపాలకృష్ణమూర్తితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపకుల పత్తి ఉమ మాట్లాడుతూ..ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం యోగేంద్ర అనే కార్యక్రమాన్ని మే 21 నుంచి జూన్ 27 వరకు నెల రోజులు పాటు ఇచ్చిన షెడ్యూల్ మేరకు జనాభాలోని వివిధ కేటగిరీల వాళ్ళందరినీ కవర్ చేస్తూ వర్శి నందు ప్రతిరోజు ప్రోటోకాల్ ని ఫాలో అవుతూ విద్యార్థులకు టీచింగ్ వాళ్లకు ఒకరోజు,నాన్ టీచింగ్ శానిటేషన్ వర్కర్స్ కు,స్వయం సహాయక సంఘాలు,కమ్యూనిటీస్ ప్రతి ఒక్కరిని కవర్ చేస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్,నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి, అకాడమీ ఆఫ్ గాంధీ అండ్ స్టడీస్ వారు కార్యక్రమంలో పాల్గొన్న వెయ్యి మంది విద్యార్థులకు స్పాన్సర్షిప్ ఇవ్వడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో ఒక భాగంగా చేసుకుంటూ తమ ఆరోగ్యం కోసం యోగా యొక్క ప్రాముఖ్యతను మనం తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా యోగా దినోత్సవం

**సూళ్లూరుపేట, మేజర్న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక సంఘం అద్వర్యం లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కమీషనర్ కె. చిన్నయ్య, పర్యవేక్షణ లో జరిగిన ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీ నియోజక వర్గం టీడీపీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం చేతులు మీదుగా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం యోగా మాస్టర్ నూతలపాటి శ్రీనివాసులు అందరిచేత యోగా చేయించారు. కార్యక్రమంలో తాసీల్దార్ నరసింహారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధక్షులు ఆకుతోట రమేష్,కార్యదర్శి ఎ.జి. కిషోర్ ,రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పచ్చువ మాధవ నా యుడు, అలవల శ్రీనివాసులు, వాకిచర్ల రమే ష్, కొమరంజేరి శ్రీధర్ ,హనుమంత రావు, వెంకట స్వామి,రాజాశేఖర్ ,కొండల్ రావు, బీజేపీ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, పాల్గొన్నారు.



## మామిడి రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండలం తోతాపురి మామిడి కి మద్దతు ధరను రూ.12 వేలుగా ప్రభుత్వం ప్రకటించిందని, దీనిని పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు చేపట్టడంలో భాగంగా ప్రాసెసింగ్ కంపెనీలకు మామిడి సరఫరా పై పర్యవేక్షణ అవసరం అని ఎమ్మార్వో చిట్టిబాబు పేర్కొన్నారు. ఈ మామిడి సీజన్ లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలో రైతుకు ఎంతో మేలు జరుగుతుందని,ఈ నెల రోజులు రెవెన్యూ, ఉద్యాన, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పని చేయడం ద్వారా రైతులకు మరింత మేలు చేసేందుకు అవకాశం ఉంటుందని, ఈ దిశగా పని చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చిట్టిబాబు , చలపతి, రఘుపతి, షబ్బీర్, నగేష్, లు పాల్గొన్నారు.

## కడ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన "యోగాంధ్ర" కార్యక్రమం భారీ విజయవంతంగా ముగిసింది.ఈ మహా కార్యక్రమంలో 5,000 మందికి పైగా ప్రజలు పాల్గొని యోగా ప్రాముఖ్య తను పంచుకున్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు, ప్రజల్లో యోగా మీద అవగాహన పెంచే దిశగా ఈ కార్యక్రమం ముందడుగు వేసింది.ఈ సందర్భంగా కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఐఏఎస్ మాట్లాడుతూ "యోగం అనేది కేవలం వ్యాయామం కాదు, ఇది శరీరానికి, మనస్సుకు, ఆత్మకు శాంతిని చేకూర్చే మార్గం. కుప్పం ప్రజల ఆరోగ్యం కోసం ఇటువంటి విస్తృత స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణం."ప్రజల ఆరోగ్యం, ఫిట్నెస్ మరియు సామాజిక చైతన్యం కోసం కడ ఈ తరహా కార్యక్రమాలను కొనసాగించనున్నది అని తెలిపారు.





## శ్రీసిటీలో వేడుకగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**వరదయ్యపాలెం మేజర్ న్యూస్:**శ్రీసిటీలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత వేడుకగా, ఉత్సాహంగా నిర్వహించారు.శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు స్థానిక విజిటర్స్ సెంటర్ ఆవరణలో జరిగిన యోగా కార్యక్రమంలో సుమారు 270 మంది పాల్గొన్నారు. భారతదేశంలో ప్రారంభమైన పురాతన అభ్యాసన యోగాను ప్రోత్సహిస్తూ ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నట్లు రమేష్ కుమార్ పేర్కొన్నారు.'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా' థీమ్గా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యోగా గురువు, ఏపీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.కోదండం ప్రత్యేక అతిధిగా విచ్చేసి, కార్యక్రమంలో పాల్గొన్న వారికి సూర్య నమస్కారాలు, వివిధ శ్వాస వ్యాయామాల పట్ల శిక్షణ ఇవ్వడంతో పాటు యోగా వలన కలిగే పలు ప్రయోజనాలను వివరించారు.యోగా దినాన్ని పురస్కరించుకుని శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి తన సందేశంలో, యోగా ప్రాచీన భారతావని మానవాళికి అందించిన అమూల్య బహుమతి అని పేర్కొన్నారు.



## ఘనంగా11వఅంతర్జాతీయయోగా దినోత్సవం

**చంద్రగిరి, మేజర్న్యూస్:** అంతర్జాతీయ 11 వ యోగా దినోత్సవం పురస్కరించుకుని చంద్రగిరి లోని శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వారి ఆదేశాల మేరకు ఉదయం 6 గంటలకు పాఠశాల నందు జిల్లా విద్యాశాఖ అధికారిణి కెవి ఎన్.కుమార్, విద్యాశాఖ అధికార్లు ఎస్. లలితకుమారి, భాస్కర్బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, పాటు తోవివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని, యోగా చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిణి మాట్లాడుతూ "ఒక భూమి కోసం యోగా, ఒక ఆరోగ్యం" అని థీమ్తో యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. యోగా ఆరోగ్యం యొక్క శారీరక, మానసిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక కోణాలను సంబోధిస్తుంది. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకుంటామని,విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ యోగాను చేయడం అలవర్చు కోవాలన్నారు. ఎంఈఓ భాస్కర్ బాబు మాట్లాడుతూ 5000 సంవత్సరాల క్రితం ప్రాచీన భారతదేశంలో యోగ ఉద్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాక చంద్రశేఖర్, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ( కన్వీనర్ ) మేడసాని పురుషోత్తం నాయుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ దేవర మనోహర్, జనసేన సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి ,బిజెపి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడసాని అన్నపూర్ణ, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు చానంబట్ల ముని లక్ష్మమ్మ, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజేంద్ర నాయుడు, రామచంద్రపురం మండల ఇంచార్జ్ శంకర్ రెడ్డి, సిఆర్ఎంటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## ప్రభుత్వం కళాశాలలో మెరుగైన విద్య

**- డిఐఈఓ డాక్టర్ శ్రీనివాసులు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో జూనియర్ కళాశాలలో మెరుగైన విద్య అందించడం జరుగుతోందని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ ఏ. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి ఐ ఈ ఓ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ సంవత్సరం చిత్తూరు జిల్లాలో సప్లిమెంటరీ పరీక్షలు అనంతరం మెరుగైన ఫలితాలు రావడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెరిగిందని, మే 31వ తేదీ వరకు మొదటి దశలో అడ్మిషన్స్, జూన్ రెండో తేదీ నుంచి జూన్ 30 తేదీ వరకు రెండోసారి అడ్మిషన్ జరుగుతున్నాయన్నారు. అన్ని కళాశాలలో అడ్మిషన్స్ కోసం విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి ప్రభుత్వ కళాశాలలో చేరేలా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మంచి మార్పు సాధించే విధంగా స్టడీ మెటీరియల్స్ అందించడం జరిగిందన్నారు. గత సంవత్సరం 7 పిరియడ్స్ తరగతులు నిర్వహించేవారుమని, ప్రస్తుతం 8 పీరియడ్లకు తరగతులు పెంచడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు క్లాసులు జరుగుతుందన్నారు. స్వచ్ఛందర స్వర్ణ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీలు, నిర్వహిస్తున్నామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అన్ని కళాశాలలో నాణ్యమైన భోజన అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ చేపడుతున్న వివిధ సంస్కరణలో సంక్షేమం ద్వారా ప్రభుత్వ కళాశాల వైపు విద్యార్థులు ఆకర్షితులవుతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ కళాశాలలో మెరుగైన అడ్మిషన్లు ఫలితాలు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు.



## కంచర్ల రామయ్య అంతిమ యాత్ర

**కుప్పం, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య గురువారం తుది శ్వాస విడిచిన సంగతి విధితమే. ఆయన అంత్యక్రియలను హిందూ సాంప్రదాయ పద్ధతిలో ప్రకాశం జిల్లా కందుకూరులో శనివారం నిర్వహించారు. ఈ అంత్యక్రియలలో కుప్పం తెలుగు తమ్ముళ్లు పాల్గొని, పార్థవదేహానికి నివాళులు అర్పించి, అయన ఆత్మ శాంతి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కడా కమిటీ సభ్యులు డాక్టర్ సురేష్ బాబు సతీష్ సమేతంగా పాల్గొనగా, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, రాజారామ్, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్నాథ్, నాయకులు కందస్వామి, రవి, మళ్ళానూరు కలై, బాలాజీ, కదిరిప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్‌కు గుర్తింపు

**- సభ్యులకు, రాష్ట్ర నాయకులకు మనవి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఏటుకూరి గిరిబాబు మాట్లాడుతూ, 1953 సంవత్సరం నుండి వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారంకోసం మన నాయకులు పెద్దలు అనేక పోరాటాలు చేసి విజయం సాధించిన చరిత్ర ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కి ఉంది. మన యూనియన్ గుర్తింపు అనేది ఆ రోజు నుంచి గుర్తింపు కొనసాగుతూనే ఉంది కొన్ని కారణాలవల్ల హక్కులను ప్రభుత్వాలు గుర్తించలేదు 2023 నుండి ఇతర సంఘాల లాగా ప్రివిలేజ్ ఇవ్వాలని బదిలీల నుండి మినహాయింపు ఇవ్వాలని అనేకసార్లు విన్నవించినాము. ఈ కారణాల చేత ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, హైకోర్టును సంప్రదించాల్సి వచ్చినది. 344 జీవో లో ఉన్న బెనిఫిట్స్ అన్ని ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ వారు ఉత్తర్వులు ఇచ్చారు. మన యూనియన్ సమిష్టిగా సాధించిన విజయం, అని ఈ సందర్భంగా ఏటుకూరి గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన అధికార విభాగాలు అన్నీ కూడా హై కోర్టు ఉత్తరవు లను అములు చేయాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, సభ్యులకు, నాయకులకు, ఈ వెలుసులపాటు కల్పిస్తారని వారిని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వీర కిరణ్, జనరల్ సెక్రెటరీ కేసి సుబ్రహ్మణ్యం, సభ్యులు బాలసుబ్రమణ్యం, లలితమ్మ హెడ్నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ రాధ తరులు పాల్గొన్నారు.

## చిన్న కనుమ వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పచ్చి కాపలం రోడ్డు వద్ద



చిన్న కనుమ మలుపు పచ్చికాపలం నుండి మామిడికాయలు తీసుకుని వస్తున్న లారీ అతివేగంగా మలుపు వద్ద విద్యుత్ స్తంభం ఢీకొని లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం పూర్తిగా దెబ్బతినిధి ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. గతంలో కూడా ఆర్టీసీ బస్సు విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది, అదేవిధంగా వరి ధాన్యం వేసుకునిస్తున్న ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విద్యుత్ స్తంభం ఢీకొనడం వల్ల విద్యుత్ సరఫరా అంతరా ఏర్పడింది, మామిడికాయలు చల్లా చెదిరింది.

## బైక్.. కారు ఢీకొన్ని ఇద్దరికి తీవ్రగాయాలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కారు ను బైక్ ఢీకొన్న ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన చిత్తూరులోని ఇరువారం రోడ్డు నందు శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇరువారం కు చెందిన సతివేలు,విజయ్ బైక్ పై వన్ వే కావడంతో డివైడర్ వద్ద రోడ్డు దాటుతున్న నేపథ్యంలో ఘటన జరిగిందని స్థానికులు తెలిపారు.రోడ్డు కారణంగా



ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోయారు.పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోలేదు అన్నారు.ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యి.ఈ సందర్భంగా గాయపడిన ఇద్దరిని అంబులెన్సులో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.కాగా ట్రాఫిక్ పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లి కేసు దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మాతమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద ఆలయం శ్రీ శిష్ట సౌందర్రవల్లి సదాశియేశ్వర స్వామి ఆలయం నుండి శుద్ధగుంట గ్రామంలో



వెలిసిన మాతమ్మ తిరునాళ్లు పురస్కరించుకుని అమ్మవారికి పట్టు వస్త్రాలు సారేను శనివారం కమిటీ సభ్యులు అందజేశారు. సాయంత్రం ఆలయం వద్ద వనం కొరికే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ చుట్టూ విద్యుత్ దీపాలంకక ఏర్పాటు చేశారు.

## ఘనంగా 11 వ అంతర్జాతీయ యోగాబదినోత్సవం



















**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం చిత్తూరు జిల్లా గుడిపాల మండలం లోని 197 రామాపురం సచివాలయం నందు, కమ్మ తిమ్మయ్య పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన యోగాశిబిరంలో చిట్టి బాబు కొల్లా బీజేపీ, సుబ్రహ్మణ్యం నాయుడు టిడిపి మండల అధ్యక్షుడు ఇతర కూటమి నాయకులు సర్పంచి జనార్ధన్, శేఖర్, సుధా, బలరాం సచివాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, డ్వాక్రా సంఘ మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ.. భారతీయ సనాతన సంస్కృతి మనందరి ఆరోగ్యం కోసం అందించిన బహుమతి యోగా అని, విద్యార్థులు తల్లిదండ్రులు రోజు యోగ వ్యాయామం చేయాలని, మానసిక ఒత్తిడి జయించి సంతోషంగా ఉండాలని కోరారు.

**ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్, జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ, అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేసిన సమావేశంలో ఎంపీడీవో చంద్రమౌళి ,తాసిల్దార్ నాగరాజు, మాట్లాడుతూ యోగ మన భారతదేశంలో పుట్టిన అతి పురాతన విద్య.... శరీరం, మనసు, శ్వాస, ఆత్మను సమతుల్యం చేసే అతి గొప్ప సాధన.... యోగా సాధన చేస్తే శరీరంలో ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారిని హేమలత, విద్యుత్ శాఖ ఏడి చంద్రబాబు, ఎక్సైజ్ సీఐ శిరీష దేవి, ప్రధానోపాధ్యాయులు స్వరూప, కోటేశ్వరరావు, శేఖర్, నాదముని రెడ్డి, మోహనమ్మ, లలిత, నరేంద్ర కుమార్, సునీత, వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఆరోగ్యానికి యోగా అనేది ఓ దివ్యౌషధం**

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం బీసీఎన్ విద్యాసంస్థల ఆధ్వర్యములో శనివారం నాడు'అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి. నాగరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఏంటంటే.. జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజుని, కనుక ఈ రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకొనుచున్నామని తెలిపారు. అనంతరం కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్ మాట్లాడుతూ యోగాలో ప్రాణాయామం చాలా ముఖ్యమైనది, దీని వల్ల విద్యార్థులలో జ్ఞాపక శక్తి ఏకాగ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీఎన్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో బీసీఎల్ విద్యాసంస్థల సెక్రటరీ ఎన్. సాగర్ రాజ్, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ -ప్రిన్సిపాల్ డా .ఎస్. భాస్కరన్, లైబ్రేరియన్ డా శరవణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె. మాధవన్, గంగాధరన్, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్,కుప్పం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుధారాణి, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల జోసెఫ్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సుప్రియ,పబ్లిక్ స్కూల్ హెడ్ మిస్టెస్ దమయంతి విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మండలంలో శనివారం అన్ని శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, యోగామాస్టర్స్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, రైతులు, యువజనులు పాల్గొన్నారు. శారీరక మానసిక ఆరోగ్యాలకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీడీవో బాలాజీ, తాసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పెద్దపంజాణిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. రాయలపేటలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి పాల్గొన్నారు.

**పరమహంస యోగానంద విద్యాలయంలో**

**శాంతిపురం మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం, విద్యాలయ కౌన్సిల్ ఎన్నిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రార్థనతో ప్రారంభం కాగా, యోగాసనాలతో ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ ,వైస్ ప్రిన్సిపల్ పార్థీవులు పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవం గొప్పతనాన్ని, మన నిత్య జీవితంలో యోగాసనాలకు గల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యాలయ కౌన్సిల్ ఎన్నిక కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి చంద్రశేఖర్ కౌన్సిల్లో ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జెస్ ఇచ్చి వారి యొక్క బాధ్యతలను వారికి తెలిపారు.

**అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని గంటావూరు 5.వ.వార్డ్ నందు ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టీచర్లతో పాటు సచివాలయం సిబ్బంది డ్వాక్రా మహిళలు ఆర్పీలు టిడిపి నాయకుల తో కలసి యోగాసనాల పై అవగాహన కల్పించడం జరిగింది. 5వ వార్డ్ ఇంచార్జి శ్రీధర్ నాయుడు, 5వ వార్డ్ అధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్ రాష్ట్ర టిడిపి బీసీ మేదర సాధికార సమితి సభ్యుడు వూటుకోట వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

**యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వెదురుకుప్పం ఎంపీడీవో పురుషోత్తం, తహసిల్దారు బాబు అన్నారు. శనివారం పచ్చికాపలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాసనాలను చేపట్టారు. ఇదే రీతిలో మండలంలోని అన్ని పంచాయతీల్లో, సచివాలయాల పరిధిలో, పాఠశాలలో యోగా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి సచివాలయానికి 9 చొప్పున మండల వ్యాప్తంగా 117 యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**కొణతనేరిలో యోగాంధ్ర కార్యక్రమం**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలు మేరకు, తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామ పంచాయతీలొ యోగా కార్యక్రమంలో గాలి మురళి నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

**యోగాసనాలు దినచర్యలో భాగం కావాలి**

**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** యోగాసనాలు దినచర్యలో భాగం కావాలని విజయ వాణి విద్యాసంస్థల అధినేత నాయుని చంద్రశేఖర్ మూర్తి మండల ప్రత్యేక అధికారి విజయకుమార్ అన్నారు. చౌడేపల్లి మండలం విజయవాణి నగర్‌లోని విద్యాసంస్థల నందు యోగాంధ్రలో భాగంగా అధికారులు విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతి ఎంపీడీవో లీలా మాధవి ఎంఈఓ కేశవరెడ్డి, ఏవో పురుషోత్తం రెడ్డి విజయవాణి విద్యాసంస్థల ఐసిఎస్ఇ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, గురుకులం ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ మన అందరి బాధ్యత



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం తప్పనిసరని వాటి సంరక్షణ మన అందరి బాధ్యత అని పెద్దపంజాణి తాహసిల్దార్ అనిల్ కుమార్ పేర్కొన్నారు.ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పెద్దపంజాణి తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో బాలాజీ తో కలిసి ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా పరిసరాల పరిశుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దారు యోగేష్, డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి, వెలుగు ఏపిఎం మీరాబాయి, ఉపాధి హామీ ఏపీవో మురుగేషన్, వీఆర్వోలు సర్వేయర్లు, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి లత,మహిళా సమైక్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలోవన వేణుగోపాల స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు స్వామివారినిప్రత్యేకంగా శనివారం అలంకరించారు. పాలాభిషేకం తో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## ఆర్వో వాటర్ ప్లాంట్‌లు ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సతీమణి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఓబులాయ పల్లి ఎస్టీ కాలనీ. ఎర్రంరెడ్డి పల్లెలో ఎన్నికలు సమయంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా పర్యటించి తాగునీటి సమస్య తీరుస్తానన బొజ్జల సుధీర్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీ మేరకు సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఓబులాయ పల్లి ఎస్టీ కాలనీ. ఎర్రంరెడ్డి పల్లె లలో ఆర్వో ప్లాంట్లను ప్రారంభించి కాలనీ వాసులు దాహార్తి తీర్చడం జరిగింది. శ్రీకాళహస్తి మండలం ఓబులయపల్లి పాఠశాలను సందర్శించి పాఠశాలకు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి తహశీల్దార్‌గా జనార్ధన్ రాజు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మండల తహశీల్దారుగా జనార్ధన్ రాజు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు శ్రీకాళహస్తి తాహసిల్దార్ కార్యాలయం సిబ్బంది సాదర స్వాగతం పలికి బాధ్యతలు అప్పగించారు. గతంలో ఇక్కడ తహశీల్దారుగా పని చేసిన లక్ష్మీనారాయణ సాధారణ బదిలీల్లో భాగంగా తిరుపతి కలెక్టరేట్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో చిన్న గొట్టిగల్లు తహశీల్దారుగా పనిచేస్తున్న జనార్ధన్ రాజు శ్రీకాళహస్తి తహశీల్దారుగా బాధ్యతలు తీసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలు సత్వర పరిష్కారం కోసం తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జనార్ధన రాజు తెలిపారు.

## కోర్టు కేసులో ఉన్న భూమిలో విద్యుత్ స్తంభాలు నాటుకూడదు



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కల్లూరుపల్లి పంచాయతీలో జై చంద్రారెడ్డి భార్య మాలతి తమ భూమి మా కుటుంబానికి మా గ్రామంలోని హరి మోహన్ రెడ్డి కి భూ తగాదాలు ఉంది కోర్టులో కేసు నడుస్తున్నది ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉన్నదని హరి మోహన్ రెడ్డి మాకు కరెంట్ కావాలని, కోర్టు కేసు ఉన్న భూమిలో నుండి విద్యుత్ సర్వీస్ లాగాలని ఏఈ కి అర్జీ పెట్టుకోవడం జరిగినది, వారు విద్యుత్ శాఖ వారు వంశ పారంపర్యంగా వస్తున్న భూములో కోర్టు కేసులో ఉన్న భూమిని ఫోల్ నాటుతూ ఉండగా మేము వెళ్లి ఈ భూమి కోర్టు కేసులో ఉంది ఇది మాకు చెందాల్సిన భూమి ఇందులో దయచేసి కోర్టు తీర్పు వచ్చేంతవరకు ఫోల్ నాటకండని తెలపడం జరిగినది, కానీ దౌర్జన్యంగా పోల్ నాటినారు. మేము తీసివేయడం జరిగింది.జరిగిన నష్టానికి విద్యుత్తు శాఖ వారికి నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు.ఈ భూమి కేసు విషయంగా కలెక్టర్, తాసిల్దార్ వారికి విన్నవించడం జరిగినదని వారు తెలిపారు. కావున ప్రభుత్వ అధికారులు కోర్టు తీర్పు వెలువడే అంతవరకు ఈ భూమిలో ఏటువంటి పనులు చేయరాదని పత్రికా ముఖంగా భూ బాగస్థుల కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జయచంద్రరెడ్డి,సుధాకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి,కిషోర్ రెడ్డి,సూర్యకుమారి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలే మా ఆశయాలు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మన పర్యావరణం మన బాధ్యత" అనే కార్యక్రమం ద్వారా నెలలో మొదటి శనివారం, మూడవ శనివారం రోజున మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఈరోజు మూడవ శనివారం అయినందున మండలం శివనాదపాలెం పంచాయతీలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇన్చార్జి పేట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, పేట చిరంజీవి, సురేష్, మనీ, నవీన్, చందు, ముని చంద్ర, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

















**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ ప్రాంతీయ కేంద్రం, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సాంఖ్యయోగ, యోగ విజ్ఞాన విభాగం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి విద్యా మందిర్ తో శాఖ, భారత ప్రభుత్వం అలాగే జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్ రీజనల్ సెంటర్ డాక్టర్ కేటివి.రాఘవన్ మాట్లాడుతూ.. యోగా ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం అనే అంశంపై ఆకర్షణీయమైన పాపులర్ సైన్స్ ఉపన్యాసం అందించారు. పురాతన జ్ఞానంతో పాతుకు పోయిన యోగా నేటి వేగంగా మారుతున్న ప్రపంచంలో స్థిరత్వం స్తుతిస్తాపకత అలాగే సామరస్యాన్ని ఎలా సమర్ధిస్తుందో నిపుణులు స్పష్టం చేశారు. జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ జాతీయ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి,తిరుపతి అధ్యక్షుడు శేషసాయి మాట్లాడు తూ ప్రతిరోజు యోగా సాధన చేయాలని ప్రజలకు సూచించారు. యోగాతో ఆరో గ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవడంలో సహాయ పడుతుంద న్నారు. విద్యార్థులు సైతం వారి మానసికస్త ర్యాన్ని పెంచుకోవడానికి యోగా చేయాలన్నారు.

### యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** ప్రతిరోజు యోగ సాధన చేయడం వల్ల ఆరోగ్యవంతమైన జీవి తాన్ని గడపవచ్చు అని తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎం ఆర్ పల్లి రామచంద్రారెడ్డి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం సీతమ్మ నగర్ రోడ్డులో రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 22వ డివిజన్ సచివాలయ పరిధిలో యోగా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఆదేశాల మేరకు మునిరెడ్డి నగర్‌లో స్థానిక ప్రజలకు యోగాస నాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేనకు చెందిన బాలసుబ్రమణ్యం అయ్యం గార్, ప్రభు, టిడిపి నాయకులు జెడబ్ల్యు విజయ్ కుమార్, విశ్వేశ్వర్, సుబ్బారెడ్డి, సచివాలయ కార్యదర్శులు అవిలాల వినోద్ కుమార్, వల్లభ, తారకేశ్వర్, హరినాథ్ రెడ్డి, గోపికృష్ణ, మాధవి, భాను, మోబినా, శేఖర్ మధు పునీత్ పాల్గొ న్నారు. మునిరత్నం యోగ ఇన్స్ట్రక్టర్‌గా వ్యవహ రించారు. రామచంద్రారెడ్డి నేతృత్వంలో యోగా గురువు ముని రత్నంను శాలువతో ఘనంగా సత్కరించారు.

### ఆరోగ్యమైన సమాజం కోసమే యోగా
### - ఎస్సీవీ నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా మాస్టర్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేసి ధ్యానం చేశారు. యోగా మనిషిని సమాజాన్ని ఉన్నత స్థితిలో నిలిపే సాధనమని అందుకే ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోగా దినచర్యలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారని ఎస్సివి నాయుడు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎస్సి వి స్వగృహంలో యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా యోగా మాస్టర్ భారతి సారధ్యంలో ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు ప్రజలు యోగాసనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ముని రామయ్య, ఎస్సి వి దిలీప్, సత్ర వడ ప్రవీణ్ .గురు దశరథన్, నారాయణ యాదవ్, కొంతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు. ప్రకాష్‌నాయుడు, భాస్కర్ నాయుడు. ఎస్సివి కిరణ్ నాయుడు. సురేష్ నాయుడు. సుబ్రహ్మణ్యం. రఘు నాయుడు పాల్గొన్నారు.

**యోగా చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ సంజీవ్ కుమార్, ఏఈ తేజస్విని, సిసీఎం మనోహర్ రెడ్డి, మెప్మా డిపార్ట్మెంట్ దివాకర్, ఖాదర్ హుస్సేన్ తదితరులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో యోగాతో చక్కటి ఆరోగ్యం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడితో పిల్లలకు యోగతో అలవర్చుకోవాలని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారంమండలంలోని వెంకటరెడ్డి పాలెం ఏకలవ్య గురుకుల పాఠశాలలో యోగ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారిణి శైలజ , ప్రిన్సిపల్ పవన్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, తాసిల్దార్ పద్మావతి, డి ఎల్ పి ఓ రవీంద్రబాబు, ఎంపీడీవో విజయలక్ష్మి , తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జ్ కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, గోపాల్ ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

### యోగాతో సంపూర్ణ ఆరోగ్య భాగ్యం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రస్తుత తరంతోపాటు, భవిష్యత్తు తరాల ఆరోగ్యం కోసం, వారి బాగు కోసం ప్రతీఒక్కరూ యోగా అలవర్చు కోవాలని యోగా తోనే సర్వ మానవాళికి సంపూర్ణ ఆరోగ్య భాగ్యం సిద్ధిస్తుందని.. దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. శనివారం మండల కేంద్రంలోని హైస్కూల్లో వద్ద నిర్వహించిన అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశాఖలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబులు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్న యోగాంధ్ర కార్యక్రమం స్ఫూర్తితో యోగా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు, ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు అట్ల మల్లి కార్జున యాదవ్, కోటేశ్వరరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి రోజూ యోగా చేయాలి : అంకయ్య

యోగాతోనే సర్వ మానవాళికి సంపూర్ణ ఆరోగ్య భాగ్యం సిద్ధిస్తుందని, దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలనిఅంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున మాత్రమే యోగా చేస్తే సరిపోదనిప్రతి రోజు ఇది మన దైనందిన కార్యక్రమంగా మారాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కురుకుండ సచివాలయం వద్ద నిర్వహించిన అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి .కృష్ణయ్య, పి. అంకయ్య, టి .రవి, బి. రవి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.

### యోగా విశ్వాన్ని ఏకం చేసింది


**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల ఈ రోజు ఎస్వీ వైద్య కళాశాల క్రీడా మైదానంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిలుపుమేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ 11వ ప్రపంచయోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది జీవన విధానాన్ని యోగా మార్చేయడం చూస్తే గర్వంగా ఉంది. యోగా ప్రపంచ ఎల్లలను చెరిపేసింది. ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టినందుకు మన భారత ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు అభినందనలు. వైద్యరం గంలో యోగా ఒక ముఖ్య భాగం అని ఆయన తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంతో సమాజంలోని ప్రతి వర్గాన్ని ఏకం చేసి చూపించవచ్చు నని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జయరాధ, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ బి.ఎస్.ఎన్ మూర్తి, డాక్టర్ మనోహర్, డాక్టర్ ఏఎస్ కిరీటి, డాక్టర్ రోజా రమణి, సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ సుబ్బలక్ష్మమ్మ, డాక్టర్ హరికృష్ణ, వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర రుయా నోడల్ అధికారి ఈ.శశిధర్, తదుతరులు పాల్గొన్నారు.

# అందరి జీవనవిధానంలో యోగా ఒక భాగం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

సదాశివమూర్తి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, డిఆర్ఓ నరసింహులు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్, వివిధ యూనివర్శిటీలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత యోగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్‌తో పాటు ముఖ్య అతిధులు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యోగాంధ్ర-2025లో 10లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా 11వ అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని 6200 ప్రాంతాల్లో సుమారు 9 నుంచి 10 లక్షల మంది పాల్గొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెల రోజులు యోగాంధ్ర కార్యక్ర మాన్ని జిల్లాలో నిర్వహించామన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ విశాఖలో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొంటున్నారని ఆ కార్యక్రమాన్ని సుమారు 5 లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది అన్నారు. మన సంస్కృతిలో యోగాకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. నేటి ప్రపంచా నికి యోగ ఒక మార్గదర్శక శక్తిగా మారిందన్నారు. యోగ ప్రతి ఒక్కరి జీవన విధానంలో ఒక భాగంగా మారాలని, ప్రతి ఒక్కరూ దీన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. యోగ ద్వారా ఎన్నో లాభాలు ఉన్నాయని యువతీ, యువకులు యోగా చేస్తూ చక్కగా ఏలాంటి ఒత్తిడికి గురి కాకుండా చదువుకోవాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి నెల రోజులు జిల్లాలో ఒక ఉద్యమంలా యోగాంధ్ర కార్యక్రమాల్ని నిర్వహించామన్నారు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ అప్పారావు మాట్లాడుతూ, దేశ ప్రధాని యోగాకు ఒక గుర్తింపు తెచ్చి ప్రపంచ వ్యాప్తంగా ప్రాచర్యం కల్పించారన్నారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ, 11వ అంత ర్జాతీయ యోగా దినోత్సవంలో విశాఖ నగరంలో దేశ ప్రధానితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని, ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతినాయుడు, ఎస్వి అగ్రికల్చర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ సీవో డాక్టర్ మధుసూదన రెడ్డి, ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సిఓ డాక్టర్ శ్వేతా కాంతి, ఎస్వి వేదిక్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ భాస్కరుడు, శ్రీపద్మావతి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజ్, మోహన్‌బాబు యూనివర్సిటీ ఎల్వో హరిచంద్ర ప్రసాద్, నారాయణ కాలేజ్ డీజిఎం కొండలరావు, శ్రీచైతన్య కాలేజీల ఏజీఎం ప్రసాద్, ఎస్వి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రభు, యూనివర్సిటీ, కళాశాలల విద్యార్థులు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, డీఎస్పీలు రామకృష్ణాచారి, భక్తవత్సలం, చంద్రశేఖర్, రవికుమార్, చెంచుబాబు, శ్రీనివాస్, ప్రజలు పాల్గొన్నారు.







## "యోగా" అనేది..మన దేశం యొక్క గొప్ప సంస్కృతిక సంపద

### శ్రీవత్సల్ గురుకుల విద్యాలయ చైర్మన్ సతీష్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** "యోగా" అనేది..భారతదేశానికి చెందిన గొప్ప సంస్కృతిక సంపద అని తిరుపతి సమీపంలోని శ్రీవత్సల్ గురుకుల విద్యాలయ(సీబీఎస్ఇ) చైర్మన్ సతీష్ తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాలయం ఆవరణలో భారత ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా 100 మంది విద్యార్థులతో యోగా ఆసనాలను ఆచరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అన్నది మన పూర్వీకుల జ్ఞానం అన్నారు. యోగాను ప్రస్తుతం ప్రపంచం మొత్తం స్వీకరిస్తోందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయడంతో పాటు, వారి కుటుంబ సభ్యులను సైతం యోగాను సాధన చేసేలా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఏవి.కిరణ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యోగ మన శరీరానికి ఆరోగ్యం,మనసుకు ప్రశాంతత, జీవితానికి శక్తినిచ్చే మార్గం అని వివరించారు. శ్రీవత్సల్ గురుకుల విద్యాలయ అనేది యోగ వంటి భారతీయ సాంప్రదాయాల విలువను పిల్లల్లో పెంపొందించే దిశగా నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గారావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



## యోగ జీవన విధానంలో ఒక భాగం కావాలి: అన్నా రామచంద్రయ్య

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో మోడీ సారథ్యంలో యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. యోగ దినోత్సవంలో విశాఖపట్నంలో మేము పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. అన్నా రామచంద్ర య్య మాట్లాడుతూ 11వ ప్రపంచ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లమంది జీవన విధానాన్ని యోగాగా మార్చడం చూస్తే గర్వంగా ఉంది. యోగా ప్రపంచ ఏల్లను చెరిపేసింది. ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టినందుకు మన భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అభినందనలు. ఈ కార్యక్రమంలో అన్నా రామచంద్రయ్య అన్న అనిత, శంకర్ యాదవ్ పాల్గొన్నారు.



## సంగీత నృత్య నిరాజనంలో కీర్తిక వర్మకు నటరాజ నంది అవార్డు

**తిరుపతి కల్చరల్ మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నృత్య నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంగీత నృత్య నీరాజనం 2025 అనే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిలో సిల్వర్ ఓక్స్ స్కూల్‌లో మూడవ తరగతి చదువుతున్న గల్లా మహేష్, చంద్రకళల కుమార్తె గల్లా కీర్తిక వర్మ సంగీత నృత్య నిరాజనంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగానూ నిర్వాహకులు నటరాజ నంది అవార్డును బహుమతిగా ప్రదానం చేశారు.





జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|

## బడితో బడా వ్యాపారం

(మొదటిపేజీ తరువాయి)

శ్రీవివేకానంద స్కూల్, వినాయక, విద్యోదయ , సరస్వతి, నారాయణ, ఎస్‌బిఎం వంటి పాఠశాలలు యదేచ్ఛ దోపిడీకి తెరలేపాయి. ప్రీ ప్రైమరీ తరగతులకే పుస్తకాలతో కలిపి రూ.50వేలు డిమాండ్ చేస్తున్నారు. ఇక ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. టెక్నో, ఐకాన్, సి బ్యాచ్, ఐపీఎల్ బ్యాచ్ పేరిట ఒక దందా అయితే.. స్మృతి మించిన మరికొన్ని పాఠశాలలు ఐఐటి, నీట్, జేఈఈ మెయిన్స్ ఫౌండేషన్ అంటూ లక్షలకు లక్షలు వసూలు చేస్తున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభంలోనే 50 శాతం ఫీజు చెల్లించాలని డిమాండ్ చేస్తుండడంతో తల్లిదండ్రులు అంతేసి మొత్తం ఒకేసారి చెల్లించలేక అధిక వడ్డీలకు అప్పుల పాలవుతున్నారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గంలో అమలు కాని విద్య హక్కు చట్టం

విద్య హక్కు చట్టాన్ని అమలు చేసే ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలోనే విద్యా హక్కు చట్టం ఏ మాత్రం అమలు కావడం లేదు. కుప్పంపట్టణంలో ప్రజ్ఞ ఇన్నోవేటివ్ స్కూల్, ఏ.వి.ఆర్ స్కూల్, విజయవాణి స్కూల్, ప్రగతి, శ్రీవిద్యా నికేతన్, శ్రీ వివేకానంద స్కూల్, వినాయక, విద్యోదయ, సరస్వతి, నారాయణ, ఎస్‌బిఎం వంటి పాఠశాలలు బరితెగించి మరి లక్షలకు లక్షలు ఫీజులువసూలు చేస్తుండడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక విద్యార్థుల తల్లిదండ్రులు నరక యాతన అనుభవిస్తున్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే ఇక రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలు పరిస్థితి ఏ విధంగా ఉందో అవగతం అవుతుంది.




విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# బీసీ ఆత్మగౌరవ సభ జూలై 6 కు వాయిదా

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి ఇందిరా మైదానంలో ఈనెల 22వ తేదీన ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజుగౌడ్, కన్వీనర్ ఆల్ మెన్ రాజు ఆధ్వర్యంలో జరగాల్సిన బీసీ ఆత్మగౌరవ సభ కొన్ని అనివార్య కారణాల వలన జూలై 6 వ తేదీకి మార్పు చేసినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఆవుల పాటి బుజ్జిబాబు, నగర అధ్యక్షులు జగదీష్ తెలియజేశారు. స్థానిక పెద్దకాపు వీధిలోని ఎస్ఎల్ఎస్ రెసిడెన్సి లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్లూరు నాగరాజుగౌడ్ మాట్లాడారు. జూలై ఆరవ తేదీన ఇందిరా మైదానంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం అంబేద్కర్ పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీసీ ఆత్మగౌరవ భరోసా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటనలు చేయడం జరిగిందని, ఆ సభలో బీసీల సమస్యలపై జాతీయ రాష్ట్ర జిల్లా నగర నేతలు గళం విప్పనున్నారని తెలియజేశారు. అంతేకాకుండా జాతీయ నేతలు ఐదు మంది బిసి మంత్రులు హాజరుకానున్నారని రాష్ట్రంలోని అన్ని కులాలకు చెందిన బీసీలు వారి కుటుంబ సభ్యులు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 25వ తేదీన పూలే విగ్రహం నుండి ప్రచార రథాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో తిరగనున్నాయని తెలియజేశారు. బీసీ సోదరులు వారి పడుతున్న బాధలను సంబంధిత బీసీ మంత్రులకు వినతి పత్రాలను అందజేయవచ్చునని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా అధికార ప్రతినిధి ఆవుల పాటి బుజ్జి బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మైదానంలో జరిగే సభకు బీసీలు 50 వేల మంది హాజరుకానున్నారని తెలిపారు. సభను విజయవంతం చేయడానికి జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్ చేస్తున్న కృషిని అభినందించారు. నగర అధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలోని బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం నేతలు సభ్యులు బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ బీసీలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు కేటాయించాలి

**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం విజయపురం పాతార్కడు పంచాయతీలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు కేటాయించాలి సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాతార్కడు గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఈ గ్రామసభ ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విజయపురం మండలంలోని పాతర్కాడు గ్రామంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీఓసీల్లో నిరుపేద ఇంటి స్థలాలు ఇవ్వాలని గతంలో ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం నగరి ఆర్డీవో దృష్టి కూడా ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగింది . ఆ గ్రామములో భూములు ఉన్నాయి, ఆరులైన వారిని గుర్తించాలి అనేక సందర్భాల్లో రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అందులో భాగంగానే రెవెన్యూ అధికారులు ఇచ్చిన అర్జీలను విచారణ జరిపి (ఎలిజిబుల్) అర్హులైన వారిని గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .అందులో భాగంగానే సోమవారం ఉదయం 10 గంటలకు కోసల నగరం సచివాలయం దగ్గరకి ఇంటి స్థలానికి సంబంధించి పూర్తి వివరాలతో అక్కడికి అర్హులైన అందరూ చేరుకోవాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఇల్లు లేని ప్రతి పేదవాడికి గుర్తించి ప్రతి ఒక్కరిని ఆన్లైన్లో పెట్టి ఆరు లైన్ వారిని గుర్తించి ఇంటి స్థలాల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గం కార్యదర్శి గ్రామ కమిటీ నాయకులు రాజా ప్రెసిడెంట్ బొబ్బిలి



రాజు బాలసుబ్రమణ్యం రాధా మౌనిక మధు ఝాన్సీ భూలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి వారి ఆలయం శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద కార్వేటి నగర వాసులు రేయాన్ రామ్ వారి కుటుంబ సభ్యులు అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** యోగాసనాలు దినచర్యలో భాగం కావాలని చారాల జడ్పీ హైస్కూల్ పాఠశాల పరిధిలో నిర్వహించడం జరిగింది. స్కూల్ హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది యోగాంధ్ర భాగంగా యోగాసనాలు వేశారు. అదేవిధంగా యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు స్కూల్ పి ఇ టి మాస్టర్ రాజేంద్ర వివరించడం జరిగింది. యోగాసనాలు జీవన ప్రమాణంలో భాగస్వాములు కావాలన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆసనాలు ఒక్కటే మార్గమని ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని ఈ సందర్భంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.





# నిత్యం యోగాతో ఆరోగ్యం సాధ్యం

**-జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి నన్నూరు వెంకటేశ్వర్లు**

**ఓజిలి,మేజర్ న్యూస్:** మారుతున్న ఆహారపు అలవాట్లు, వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులను తట్టుకొని ఆరోగ్యంగా జీవించేందుకు యోగా, మెడిటేషన్ వంటి ప్రక్రియ అలవర్చుకోవాలని తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి నన్నూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం ఓజిలి మండల కేంద్రము లోని అరుంధతి వాడ లోని ఎలిమెంటరీ స్కూల్ వద్ద యోగ కార్యక్రమాన్ని విద్య కమిటీ చైర్మన్ నన్నూరు మురళి హెచ్ఎం చింతగుంట సుబ్బమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి నన్నూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత తోపాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు.మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా ఎంతో దోహద పడుతుందని ప్రతి ఒక్కరూ విద్యార్థులు ప్రతిరోజు యోగ చేయాలని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తోళ్ళ నారాయణ, పండ్లూరు రమణయ్య,విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం పదిలం : మహావిద్యాలయ పాఠశాలలో కరస్పాండెంట్

**నాయుడుపేట, మేజర్న్యూస్:** యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని యోగాతో అనుకున్నా ఆరోగ్యం సాధ్యమని మహావిద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ టి. విజయ ప్రియ తెలియజేశారు.



తిరుపతి జిల్లా నాయుడుపేటలోని సరస్వతి మహావిద్యాలయ పాఠశాలలో కరస్పాండెంట్ టీ విజయప్రియ ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. ప్రజలు ఆరోగ్యం అంతమైన జీవనం గడపాలంటే వారి జీవిత విధానంలో యోగాకు ప్రముఖ పాత్ర కల్పించాలని ఇప్పుడున్న జీవన విధానంలో ప్రజలు మనశ్శాంతిగా ఆరోగ్యంగా జీవించాలనుకుంటే యోగాకు వారి రోజువారి జీవనంలో కొంత సమయం కేటాయించాలని దీని ద్వారా పనిలో ఒత్తిడిని గాని తట్టుకునే విధంగా యోగా ఉపయోగపడుతుందని చిన్నతనం నుండి యోగాను విద్యార్థులకు తెలియజేయడం సంతోషించదగిన విషయమని సరస్వతి మహావిద్యాలయ కరస్పాండెంట్ టీ విజయప్రియ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా మానవ జీవితంలో భాగం కావాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాన మంత్రి గ నరేంద్ర మోడీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంతో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి 22 వవార్డు తెలుగు గంగ కాలని సచివాలయంలో వార్డు ప్రజలు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెమళ్ళూరు బుజ్జి మాట్లాడుతూ యోగా అనేది మానవజీవితంలో భాగం కావాలని, ప్రస్తుత దైనందిన జీవితంలో యోగా ఎంతో అవసరం అని, ప్రతి దినం యోగాను విధిగా అలవాటుచేసుకోవాలన్నారు. ఈరోజు విశాఖపట్నంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా ప్రతినిధులు యోగాలో పాల్గొని రాష్ట్రంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసి గిన్నీస్ బుక్ రికార్డు నెలకొల్పారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఈరోజు స్దానిక 22 వవార్డు తెలుగుగంగ సచివాలయంలో ప్రజలతో యోగా చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి నెమళ్ళూరు బుజ్జి. టిడిపి కార్యకర్తలు శివకుమార్, బాలయ్య,తేజ, లోకేష్, శివ, హరి, సచివాలయం సిబ్బంది ప్రభాకర్, మౌనిక,శ్రావణి, పావని, రాజేంద్ర, ఋతురాణి, ముని



# డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** రేషన్ డీలర్లు అందరూ తప్పనిసరిగా కార్డుదారులకు అందుబాటులో ఉండి రేషన్ పంపిణీ సమర్థవంతంగా పంపిణీ చేయాలని పెద్దపంజాణి మండల తహసిల్దార్ అనిల్ కుమార్ డీలర్లను ఆదేశించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం మండలంలోని డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి రేషన్ కార్డ్ దారులతో మర్యాదపూర్వకంగా రేషన్ పంపిణీ చేయాలన్నారు. వికలాంగులు వృద్ధులకు ఇంటి వద్దనే బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. డీలర్లు సమావేశానికి ప్రతినెల ప్రతి ఒక్క డీలరు హాజరు కావాలని ఆదేశించారు. ఎం ఎల్ ఎస్ పాయింట్ నుంచి వచ్చే బియ్యంలో తరుగులు వస్తున్నాయని తహసిల్దార్ దృష్టికి డీలర్లు తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తారని డీలర్లకు తెలియజేశారు. తప్పనిసరిగా పెద్దపంజాణి మండలం రేషన్ పంపిణీలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రయత్నం చేయాలన్నారు. డీలర్లు స్టాక్ బోర్డులను ఏర్పాటుచేసి రోజువారి అమ్మకం వివరాలను నమోదు చేయాలని డిప్యూటీ తహసిల్దార్ యుగేష్ రెడ్డి డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్,మండలంలోని రేషన్ డీలర్లు అందరూ పాల్గొన్నారు.





## శ్రీజ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం పట్టణంలోని శ్రీజ పాల సేకరణ కేంద్రం వేదికగా స్థానిక ఉద్యోగులు హరి, విజయ్, సోము, రవిలు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మహిళ పాడి నిర్వహించిన ప్రాణాయామం, యోగ ఆసనాలు ఆకట్టుకుంది. అనంతరం అసిస్టెంట్ మేనేజర్ మాట్లాడుతూ యోగ ఆసనాలను ప్రతినిత్యం నిర్వహించడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పూర్తి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు యోగాంధ్ర ఆరోగ్య ఆంధ్ర పేరుతో ప్రజలకు యోగ పై అవగాహన కల్పించడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గంట యోగా నిర్వహించడానికి కేటాయించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ పాడి రైతులకు పరిశ్రమ తరపున బహుమానాలు అందించి, సత్కరించారు.

## మానసిక ఒత్తిడిని యోగాతో జయించవచ్చు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మానసిక ఒత్తిడిని యోగాతో జయించవచ్చునని స్విమ్స్ ప్రముఖ కార్డియాలజిస్ట్ వనజాక్షమ్మ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని ఆమె మాట్లాడారు. ప్రతి మనిషి ఏదో కారణంతో ప్రశాంతతను కోల్పోతాడని, యోగాను నిర్వహించడం ద్వారా తిరిగి ప్రశాంతతను పొందవచ్చునని తెలిపారు. యోగా చేయడం ద్వారా మానసిక రుగ్మతులను జయించవచ్చునని సూచించారు. ఒత్తిడిని జయించినప్పుడే వ్యాధులు దూరం అవుతాయని, అది యోగా ద్వారానే సాధ్యం అని తెలిపారు. ప్రతి వ్యక్తి నిత్యజీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు



## అర్బన్ మండల తాసిల్దారుగా సురేష్ బాబు

**తిరుపతి ,రెవెన్యూ ,మేజర్ న్యూస్** .తిరుపతి అర్బన్ మండలం నూతన తాసిల్దారుగా సురేష్ బాబు బాధితులు చేపట్టారు రేణిగుంట మండలం నుండి బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది ఈ సందర్భంగా తిరుపతి అర్బన్ మండలం కార్యాలయంలో ఆయన రిపోర్ట్ చేయడం జరిగింది అర్బన్ మండలం తాసిల్దార్ గా ఉన్న భాగ్యలక్ష్మి చిన్నగొట్టిగల్లు తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు.



## గురుకుల పాఠశాలలో జూలై చివరి తేదీ వరకు అడ్మిషన్లను తీసుకుంటాం

**బంగారుపాలెం మేజంన్యూస్:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నందు మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 2025 వ సంవత్సరం జూలై 31వ తేదీ వరకు ఎస్సీ ఎస్టీ బాలురలను తీసుకోనున్నట్లు ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య శనివారం పత్రిక ప్రకటనలో వివరించారు. విద్యార్థులకు మెరుగైన వసతులతో పాటు, విద్య బోధన,మంచి భోజనం ఇవ్వబడునని తెలిపారు. పదవ తరగతి 2025వ సంవత్సరంలో సాయి అనే విద్యార్థికి 485 మార్కులు అత్యధికంగా రావడం జరిగిందని తెలిపారు. చిత్తూరు జిల్లా నుండి గురుకుల పాఠశాలకు అర్హత కలిగిన విద్యార్థులు చేరవచ్చునని, స్కూల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు 30 మంది విద్యార్థులు ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బంగారుపాలెం నందు చేరినట్లు తెలిపారు.



## యోగాతో మెరుగైన ఆరోగ్యం, ఆనందం

**పలమనేరు మేజర్ న్యూస్:**పలమనేరు కోర్టు నందు శనివారం సాయంత్రం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలమనేరు సీనియర్ సివిల్ జడ్జ్ ఆదినారాయణ మాట్లాడుతూ... గౌరవసుప్రీంకోర్టు, హైకోర్టు, చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు ప్రతి వ్యక్తి యోగాను దినచర్యగా పాటిస్తే మెరుగైన ఆనందంతో పాటు ఆరోగ్యం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎం. లిఖిత, పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్, ఏజీపీ కృష్ణమూర్తి, అడిషనల్ పీపీ రంజిత్ షా, సీనియర్ న్యాయవాదులు పరమశివప్ప, మోహన్ రెడ్డి, కృష్ణ, లోకేష్ తో పాటు పలువురు న్యాయవాదులు, ఆంధ్ర ప్రదేశ్ జ్యుడీషియల్ ఉద్యోగుల సంఘ%శీ% రాష్ట్ర అధ్యక్షుడు గోపీనాథ్ రెడ్డి, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పలమనేరులోని యోగా మాస్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# తేజశ్రీని అభినందించిన కడా పీడీ వికాస్ మరమ్మత్

**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం పట్టణం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి తేజశ్రీని కడా పీడీ వికాస్ మరమ్మత్ శాలువతో సన్మానించి, అభినందించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు కడా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారి తేజశ్రీ చేసిన యోగ ఆసనాలు కార్యక్రమానికి ప్రత్యేకంగా నిలిచి, చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కడా పీడీ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో యోగాంధ్ర కార్యక్రమం విజయవంతనికి ముందస్తు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 1000 కేంద్రాలలో నిర్వహించగా సుమారు రెండు లక్షల మంది పాల్గొన్నట్టు తెలిపారు. ఒక్క ఎన్టీఆర్ స్టేడియం నందు 5000 మందికి పైగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారి తేజశ్రీ ప్రదర్శించిన యోగ ఆసనాలు కార్యక్రమానికి ప్రత్యేకంగా నిలిచిందంటూ అభినందించారు. యోగ మాసోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగా పోటీలలో చిన్నారి రాష్ట్రస్థాయిలో పోటీ పడ్డట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, పలు విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రత మన కర్తవ్యం :ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి

**పుత్తూరు మేజర్ న్యూస్:** పరిసరాలను శుభ్రం చేయడం, మొక్కలను నాటడం, ప్లాస్టిక్ నిషేధించటం విద్యార్థుల ముఖ్య కర్తవ్యం అని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పునర్వినియోగానికి పనికి వచ్చే నీటి సీసాలను, టీ కప్పులను, గుడ్డ బ్యాగులను వాడటం అవసరమని అన్నారు. కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి పరిసరాలను, ఇంకుడు గుంతలను శుభ్రం చేశారు. పరిసరాల పరిశు భ్రతను కాపాడుతామంటూ స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కే. శ్రీనివాసులు, డాక్టర్ బాబురావు, డాక్టర్ కందేరి శ్రీదేవి,డాక్టర్ సుజల స్వప్న, డాక్టర్ సురేష్, డాక్టర్ నర్సింహారెడ్డి, డాక్టర్ శంకర్రావు, సావిత్రి, మురళీమోహన్ రెడ్డి, డాక్టర్ కిరణ్మయి, తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# పలు ప్రభుత్వ విభాగాల్లో విజయవంతంగా యోగా డే

**కెవిబి పురం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కే వీ బి పురం మండలం మోడల్ స్కూల్ మరియు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అలాగే మండల ప్రాథమికోన్నత పాఠశాలలో యోగ డే సందర్భంగా యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు ,తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి , ఎంపీడీవో మాలతి ,MODEL SCHOOL PRINCIPAL సౌజన్య ,ఎంఈఓలు టి లక్ష్మీపతి, ఆర్ రవి కుమార్, ఈ ఓ ఆర్ డి తరుణాక్షా రెడ్డి ,రాధారాణి, ఇక ఆరోగ్య కేంద్ర డాక్టర్ రామ్ నాయక్,ఎన్ఆర్ఈజి ఎస్ జేఈ భాస్కరరావు,మోడల్ స్కూల్ కాలేజ్ కమిటీ చైర్మన్ అవసరం సురేష్ రెడ్డి,జనసేన అధ్యక్షులు థామస్ ,బిజెపి అధ్యక్షులు బాబు,బీసీ సెల్ అధ్యక్షులు రామచంద్రయ్య,సుదా,నాగరాజు రెడ్డి, ముని క్రిష్ణయ్య ,దాము, ప్రాథమ మోడల్ స్కూల్ ఉపాధ్యాయని , జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కునాటి రమేష్ మరియు ఉపాధ్యాయులు ,మండల అధికారులు కస్తూరిబాయ్ గాంధీ పాఠశాల ఉపాధ్యాయినిలు, %రాజు% , సీఆర్పీలు వి సూపర్, దేవసేన, ప్రమీల, రవి,రిజ్జి,సునీల్ అలాగే మండల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏవీఎస్ ప్రసాద్,వై ధర్మరాజుల రెడ్డి, జి మధు, హైమావతి ,అంగన్వాడీ టీచర్ పాండురీ మునీశ్వరి, సులోచన, విద్యార్థులతో కలిసి విద్యార్థులతో ప్రపంచ యోగా ఆంధ్ర యోగాసనాలతో వైభవంగా నిర్వహించారు.



## నేషనల్ పబ్లిక్ స్కూల్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలు

**పలమనేరు మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గంగవరంలోని నేషనల్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. యోగా మాస్టారు బాబుల్ రెడ్డి, ఆధ్వర్యంలో మూడవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి పిల్లలకు యోగాసనాలు చేయించారు. పాఠశాల చైర్మన్ పి.సుకుమార్ మాట్లాడుతూ.. యోగా యొక్క ఆవశ్యకతను యోగాసనాల ద్వారా కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి యోగా అభ్యసనం ద్వారా మానసిక, శారీరక దృఢత్వమును పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మదర్ తెరిసా ఎంబీఏకళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**పలమనేరు మేజర్ న్యూస్** పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఎంబీఏ కళాశాలలో2023-25 సంవత్సరము లో ఎంబీఏ కోర్సు పూర్తిచేసుకుని వెళు తున్న సందర్భంగా శనివారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే జరిపి వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వారికి వీడ్కోలు సమావేశము కూడా జరిపి కోర్సు పూర్తి చేసుకున్న సర్టిఫికెట్లను వారికి ప్రధానం చేశారు. ఈ సమావేశంలో వక్తలు ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్యాన్ని సాధించాలని తగిన ప్రణాళికను ఎంచుకొని విజయాన్ని సాధించాలని అప్పుడు మాత్రమే ఈ పోటీ ప్రపంచంలో నెగ్గుకు రాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్ సునీల్, అడ్వైజర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ వెంకటరావు, హెచ్ఓడి, వీణ, ప్రిన్సిపాల్ లు, అధ్యాపక సిబ్బంది, మొదట సంవత్సరం రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణ భవనాలు తొలగింపు

### వంద అడుగులకు రోడ్డు విస్తరణ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** హైవే రోడ్డు విస్తరణలో భాగంగా శనివారం కట్టమంచిలో రోడ్డుని ఆక్రమించుకుని నిర్మించిన భవన సముదాయాలు, ఇతర వాటిని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మార్గనిర్దేశంతో నగర పాలక సంస్థ కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు నగరంలోని ప్రధానమైన హైరోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఏసీపీ నాగేంద్ర ఆధ్వర్యంలో ప్రణాళిక విభాగం అధికారులు శనివారం కట్టమంచి ప్రాంతంలో వెంకుశ కళ్యాణమండపం ఎదురుగా రోడ్డును ఆక్రమించుకున్న షాపులను జెసిబి సహాయముతో తొలగించడం జరిగినది, ఈ కార్యక్రమంలో టీబీపీవోలు, ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

## 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం చిత్తూరు జిల్లా గుడిపాల మండలం లోని 197రామాపురం సచివాలయం నందు, కమ్మ తిమ్మయ్యపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన యోగాశిబిరంలో, చిట్టిబాబు కొల్లా బీజేపీ, సుబ్రహ్మణ్యం నాయుడు టిడిపి మండల అధ్యక్షుడు ఇతర కూటమి నాయకులు సర్పంచి జనార్ధన్, శేఖర్, సుధా, బలరాం సచివాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, డ్వాక్రా సంఘ మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ భారతీయ సనాతన సంస్కృతి మనందరి ఆరోగ్యం కోసం అందించిన బహుమతి యోగా అని, విద్యార్థులు తల్లిదండ్రులు రోజు యోగ వ్యాయామం చేయాలని, మానసిక ఒత్తిడి జయించి సంతోషంగా ఉండాలని కోరారు.



## యోగా దినోత్సవ వేడుకలలో తేజోవతి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, నాగార్జున పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించిన యోగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జీపాలెం తేజోవతి. శనివారం రేణిగుంటలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెజోవతి. అనంతరం ఆమె మాట్లాడుతూ మన పారంపర్య సాంస్కృతిక వైభవాల్లోని ముఖ్యమైనటువంటి యోగాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచానికి అందించగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా సామూహికంగా మూడు లక్షల మందికి పైగా యోగాభ్యాసం చేసి గిన్నిస్ రికార్డ్స్ లోకి ప్రవేశించడం చాలా అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి రోజు యోగా చేయాలి



**తడ, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున మాత్రమే యోగా చేస్తే సరిపోదని ప్రతి రోజు ఇది మన దైనందిన కార్యక్రమంగా మారాలని ఎంపీడీవో శేఖర్ నాయక్ అన్నారు. తడ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విశాఖలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్న యోగాంధ్ర కార్యక్రమం స్ఫూర్తితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 6.30గంటల నుంచి 8గంటల వరకు యోగా చేశారు. చిన్నారులు, ఉపాధ్యాయులు, అధికారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో శేఖర్ నాయక్ మాట్లాడుతూ యోగా అన్నది ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మనకున్న వరం అన్నారు. యోగా అనే దివ్యమైన శక్తిని మనం ప్రపంచానికి అందించామన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేడుకగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవంను పురస్కరించుకుని రొంపిచెర్ల మండలం ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్ లో పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మంచి ఆరోగ్యం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గేరి నాగరాజ, జిల్లా కార్యదర్శి ముచ్చంతలా వెంకటరమణ నాయుడు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు అబ్బా రెడ్డి, వంకటరమణనాయుడు, టిడిపి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## యోగాతో ఒత్తిడి దూరం.. ఏకాగ్రత సాధ్యం: శరత్ చంద్రారెడ్డి

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** యోగా ద్వారా ఒత్తిడిని దూరం చేసి ఏకాగ్రతను సాధించవచ్చని భారతీయ జనతా పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అరవ పాళెం శ్రీ సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలో భాజపా నాయకులు,విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో ప్రపంచ దేశాల్లో యోగ వ్యాప్తి చెందిందన్నారు.దేశంలో భాజపా ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాల ఆధ్వర్యంలో యోగా విశిష్టతను నలుదిశలా వ్యాప్తి చెందడం ప్రభుత్వాల పనితీరుకు నిదర్శనమన్నారు. మనస్సు, ఆత్మ, శరీరాన్ని ఏకంచేసే మహోన్నత సాధనం యోగా అని తెలిపిన ఆయన యోగా ద్వారానే శాంతి, తద్వారా జీవితంలో ప్రశాంతత సాధించవచ్చన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా అభ్యసనం చేపట్టాలని, తద్వారా జీవితంలో క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించగలరన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆహుతులు, విద్యార్థులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు సుంకర రమణయ్య, ముని బాబు,శ్రీవర్ధన్ రెడ్డి,కంటేపల్లి మస్తానయ్య,మంద సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిగురువాడ మంజుల, ఫిజికల్ డైరెక్టర్ జిలకర నరేంద్ర, ఉపాధ్యాయులు ఎల్లసిరి ఆనందబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.






## కొండూరుపాలెంలో యోగా దినోత్సవం

**వాకాడు, మేజర్‌న్యూస్:** ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం యోగ, నడకతో పాటు ధ్యానం కూడా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వరావు తెలిపారు. వాకాడు మండలం దుగరాజపట్నం గ్రామపంచాయతీ కొండూరు పాలెం గ్రామంలో శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వికాస్ కేంద్రంలో శనివారం విద్యార్థులకు తన సందేశం ద్వారా విద్యతో విజ్ఞానం,యోగ ద్వారా ఆరోగ్యం లభిస్తుందని కోటేశ్వరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ మత్స్యకార గ్రామమైన కొండూరు పాలెం గ్రామంలో యోగకార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం పట్ల విద్యావికాస కేంద్రం నిర్వహకులకు కోటేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. కొండూరుపాలెం గ్రామంలోని విద్యా వికాస్ కేంద్రం నిర్వాహకురాలు ఇలేఖ్య ఉద్దేశించి మాట్లాడుతూ అలేఖ్య క్రమశిక్షణ కూడిన పేద విద్యార్థులకు విద్యను అభ్యసించడమే కాకుండా ఆరోగ్యపరమైన యోగ సూత్రాలను కూడా అందించడం పట్ల ఆమెను కోటేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండూరు విద్యావికాస కేంద్రం పాఠశాల ఉపాధ్యాయురాలు ఇలేఖ్య, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగాంధ్ర

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలంలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో తొట్టంబేడు మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టిడిపి సీనియర్ నేత జయచంద్ర నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, టిడిపి నేతలు స్థానికులు ఉత్సాహంగా యోగాసనాలు చేశారు. విద్యార్థులతో కలిసి జయచంద్ర నాయుడు యోగాసనాలు వేశారు.. అనంతరం యోగ చేయడం వల్ల వచ్చే ఉపయోగాలను వివరించారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా యోగ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్టు వెల్లడించారు.. నిత్యం యోగ చేయడం వలన ఆరోగ్యం మెరుగుపరుచుకోవడంతో పాటు తద్వారా ఆదాయం కూడా పెరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగాను చేసి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.. మన రాష్ట్రంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం వరల్డ్ రికార్డులకు ఎక్కిందని తెలియజేశారు.



## ఎన్ఎస్యులో ఘనంగా యోగ దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, ఇందిరాగాంధీ రాష్ట్రీయ కళా కేంద్రం,ప్రాంతీయ కేంద్రం, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవాన్ని విశ్వవిద్యాలయంలోని ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. అంతకు ముందు విశ్వవిద్యాలయంలోని పంతజలి మహర్షి విగ్రహానికి పూజలు నిర్వహించి,ఆయన చూపించిన యోగ మార్గాన్ని అందరూ అనుసరించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా వ్యాస యోగ విశ్వవిద్యాలయం, కర్ణాటక విశ్వవిద్యాలయ భూతపూర్వ కులపతులు ప్రొ:రామ చంద్ర జి.భట్ విచ్చేసి యోగ జీవితంలో ముఖ్యమని, యోగ వలన ఆధునిక రోగాలు దరికి చేరవని వివరించారు. ప్రతిరోజు యోగ కొరకు ఒక గంట వెచ్చించాలని, యోగ చేసేటువంటి వారు శారీరక ఆరోగ్యంతో పాటుగా,మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని తెలియజేశారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం కులపతులు ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ మా విశ్వవిద్యాలయంలో యోగ శాస్త్రాన్ని శాస్త్రీయపద్ధతిలో అధ్యయన, అధ్యాపనం చేయడం జరుగుతుందని తెలియజేశారు.రిజిస్ట్రార్ కె.వెంకటనారాయణ రావు,అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్లా, ఇందిరాగాంధీ రాష్ట్రీయ కళా కేంద్రం యొక్క రీజినల్ డైరెక్టర్ డా.కె.టి.వి.రాఘవన్,దర్శన విభాగం డీన్ ప్రొ.వి.యస్. విష్ణుభట్టాచార్యులు, యోగ విభాగాధ్యక్షులు డా. తపన్ కుమార్ గడాయ్, సాంఖ్యయోగ విభాగాధ్యక్షురాలు డా.డి.జ్యోతి, విశ్వవిద్యాలయంలోని ఇతర విభాగాల అధ్యాపకులు, ఉద్యోగ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఇందిరాగాంధీ రాష్ట్రీయ కళా కేంద్రం, సంస్కృతి మంత్రాలయం, భారత ప్రభుత్వం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తం ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలలో యోగా శిక్షణ శిబిరములను ఏర్పాటు చేయడం జరిగినది. యోగా యొక్క వైశిష్ట్యమును తెలియజేసే ప్రక్రియలో తిరుపతి పోలీస్ శాఖ వారితో కలిసి ఎం.ఆర్ పల్లిలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో పది రోజుల యోగా శిక్షణ శిబిరమును ప్రత్యేకముగా తిరుపతి జిల్లా పోలీసులకు తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో విజయవంతంగా నిర్వహించారు. ఈఅదేవిధంగా ఎస్వీ హాస్పిటల్ ప్రాంగణంలో కూడా మహిళా వైద్య సిబ్బందికి యోగ శిక్షణా శిబిరం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో చివరిగా ప్రైస్ డిస్ట్రిబ్యూషన్,సర్టిఫికెట్స్ డిస్ట్రిబ్యూషన్ తర్వాత యోగ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.

